



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక : 80 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ బుధవారం 24 డిసెంబర్ 2025


## దీపూదాస్ పై మోసపూరిత అభియోగాలు మోపారు: షేక్ హసీనా

**-బంగ్లాదేశ్ లో హిందూ యువకుడు దీపూదాస్ దారుణ హత్య -భారత్ లో వెల్లువెత్తుతున్న ఆందోళనలు**

**-దీపూదాస్ కుటుంబానికి న్యాయం చేస్తామన్న షేక్ హసీనా**

బంగ్లాదేశ్‌లో హిందూ యువకుడు దీపూదాస్ ను అత్యంత పాశవికంగా చంపేసిన ఘటనపై భారత్‌లో తీవ్ర ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనను ఖండిస్తూ ఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ కార్యాలయం ముందు వీహెచ్‌పీ, వివిధ హిందూ సంస్థల కార్యకర్తలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఇక ఈ ఘటనపై బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కూడా స్పందించారు. దీపూదాస్‌పై మోసపూరిత అభియోగాలు మోపారని, ఆయన మహమ్మద్ ప్రవక్తను అవమానించాడని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు లేవని ఆమె స్పష్టం చేశారు. దీపూదాస్ కుటుంబానికి న్యాయం కల్పిస్తానని హసీనా హామీ ఇచ్చారు. దీపూదాస్ హత్యపై బంగ్లాదేశ్ లోనే కాకుండా ఢిల్లీ నుంచి ఖాట్మండూ వరకు ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. దీపూదాస్ హంతకులను యూనస్ ప్రభుత్వం శిక్షించకుంటే పెద్ద ఉద్యమం చేపడతామని నిరసనకారులు హెచ్చరిస్తున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో బంగ్లాదేశ్ లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలో షేక్ హసీనా పార్టీ పాల్గొనకుండా యూనస్ ప్రభుత్వం ఆంక్షలు విధించింది. ఎన్నికలు దగ్గరపడుతున్నకొద్దీ హింసాత్మక ఘటనలు పెరుగుతున్నాయి.



## ప్రత్యర్థులపై కేసులు వేసే పనిలో రేవంత్ బిజీగా ఉన్నారు: కేటీఆర్

**-ప్రజలకు ఉపయోగపడే పనులు రేవంత్ చేయడం లేదన్న కేటీఆర్**

**-మీడియాకు లీకులిస్తూ ప్రజలు దృష్టిని మళ్లిస్తున్నారని విమర్శ**

**-సాగునీటిపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మండిపాటు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. నల్గొండ జిల్లాలో కొత్తగా గెలిచిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లను సన్మానించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి పాలనపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి రెండేళ్లలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేయకుండా, ప్రత్యర్థులపై కేసులు వేసే పనిలో మాత్రమే జోరుగా ఉన్నారని కేటీఆర్ మండిపడ్డారు. మీడియాకు లీకులు ఇవ్వడం, నోటీసుల డ్రామాతో ప్రజల దృష్టిని వేరే దిశగా మళ్లించడం చేస్తున్నారని విమర్శించారు. నదీ జలాలపై రేవంత్ కు ఏమాత్రం అవగాహన లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. సాగునీటిపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని దుయ్యబట్టారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటిందని... రేవంత్ కు దమ్ముంటే సహకారసంఘాల ఎన్నికలు నిర్వహించాలని సవాల్ విసిరారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో



ఇచ్చిన 420 హామీలను అమలు చేయకపోవడం వల్లే రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతున్నారని అన్నారు.



## నువ్వు దొంగచాటుగా ఏం చేస్తున్నావో బహిర్గతం చెయ్యి రేవంత్ రెడ్డీ: హరీశ్ రావు

**-రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీవోలను దాచిపెడుతోందని హరీశ్ రావు ఆరోపణ**

**-13 నెలల కాలంలో 82 శాతం జీవోలను రహస్యంగా ఉంచారని విమర్శ**

**-జీవోల గోప్యతపై హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు అని వ్యాఖ్య**

**-చీకటి జీవోల మాటున ఏం చేస్తున్నారో బహిర్గతం చేయాలని డిమాండ్**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వేలాది ప్రభుత్వ ఉత్తర్వులను (జీవో) ప్రజలకు అందుబాటులో ఉంచకుండా దాచిపెడుతోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. దాచిపెట్టిన అన్ని జీవోలను నాలుగు వారాల్లోగా బహిర్గతం చేయాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు... ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే రేవంత్ రెడ్డి సర్కార్‌కు చెంపపెట్టు లాంటిదని పేర్కొన్నారు.

ఈ విషయంపై హరీశ్ రావు స్పందిస్తూ.. "ప్రజాపాలన అని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, జీవోలను దాచిపెడుతూ పెద్ద డ్రామా ఆడుతోంది. మా పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రోళ్ల శ్రీనివాస్ సమాచార హక్కు చట్టం (%=×%) ద్వారా సేకరించిన సమాచారంతో హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (%ూ×ూ%) దాఖలు చేశారు. దీంతో ప్రభుత్వ అసలు రంగు బయటపడబోతోంది" అని తెలిపారు. 2023 డిసెంబర్ 7 నుంచి 2025 జనవరి 26 వరకు మొత్తం 13 నెలల కాలంలో ప్రభుత్వం 19,064 జీవోలు జారీ చేయగా, వాటిలో కేవలం 3,290 మాత్రమే పబ్లిక్ డొమైన్‌లో పెట్టిందని హరీశ్ రావు ఆరోపించారు. "ఏకంగా 15,774 జీవోలను, అంటే 82 శాతం జీవోలను ఎందుకు దాచిపెడుతున్నారు? చీకటి జీవోల మాటున దొంగచాటుగా ఏం చేస్తున్నారు? రేవంత్ రెడ్డి, ఇదేనా మీరు చెప్పిన ప్రజా ప్రభుత్వం?" అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. తక్షణమే జీవోలన్నింటినీ బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## అసెంబ్లీకి రాని కేసీఆర్ మీడియా సమావేశంలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు: భట్టివిక్రమార్క

**-ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విషం కక్కుతున్నారని ఆగ్రహం**

**-ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు పెడుతున్నామన్న ఉపముఖ్యమంత్రి -కేసీఆర్ అసెంబ్లీకి రావడానికి భయపడుతున్నాడని వ్యాఖ్య**

రెండేళ్లుగా అసెంబ్లీకి హాజరు కాని కేసీఆర్ మీడియా సమావేశంలో మాత్రం ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విషం చిమ్ముతున్నారని ఆయన విమర్శించారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయలేదని అన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ప్రతి సంవత్సరం రూ. 12,500 కోట్లు విద్యుత్ శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని భట్టివిక్రమార్క తెలియజేశారు. బీఆర్ఎస్ నాయకులు తోలు తీస్తామంటూ దిగజారి మాట్లాడుతున్నారని, తాము వారిలా



మాట్లాడలేమని పేర్కొన్నారు. అలా మాట్లాడే వారికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ అసెంబ్లీకి రావడానికి భయపడుతున్నారని భట్టివిక్రమార్క అన్నారు.


# విశాఖ డేటా సెంటర్ల గ్లోబల్ హబ్‌గా విశాఖ

**-అమరావతిని భారత క్వాంటం వ్యాలీగా అభివృద్ధి చేయడమే లక్ష్యమన్న సీఎం**

**-వచ్చే రెండేళ్లలో ఏపీలోనే క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు ఉత్పత్తి చేస్తామని ప్రకటన**

**-లక్ష మంది క్వాంటం నిపుణులను తయారు చేయాలనేది ప్రభుత్వ ప్రణాళిక అన్న చంద్రబాబు**

**-క్వాంటం, ఏఐ, గ్రీన్ హైడ్రోజన్‌తో ఫ్యూచర్ రెడీ ఏపీ నిర్మాణమని వెల్లడి**



"క్వాంటం టాక్ బై సీఎం సీబీఎన్" కార్యక్రమంలో సీఎం చంద్రబాబు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగం చేశారు. క్వాంటం టెక్నాలజీ, భారత విజ్ఞాన చరిత్ర, దేశ-రాష్ట్ర భవిష్యత్ ఆర్థిక దిశపై సమగ్రంగా వివరిస్తూ, అమరావతిని భారత క్వాంటం వ్యాలీగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజెంటేషన్ ద్వారా క్వాంటం ప్రోగ్రామ్‌లోని కీలక అంశాలను వివరించిన సీఎం, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**అమెరికాకు సిలికాన్ వ్యాలీ ఉన్నట్లే.. భారత్‌కు క్వాంటం వ్యాలీగా అమరావతి**

25 ఏళ్ల క్రితమే ఐటీ విజన్ రూపొందించి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామని గుర్తు చేసిన చంద్రబాబు, అదే తరహాలో ఇప్పుడు క్వాంటం రంగంలోనూ ముందడుగు వేస్తున్నామని చెప్పారు. అమెరికాకు సిలికాన్ వ్యాలీ ఉన్నట్లే, భారత్‌కు క్వాంటం వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దుతామని ప్రకటించారు. విజ్ఞానం భారతీయుల డీఎన్‌ఏలోనే ఉందని, క్రీస్తుపూర్వం 2500 నాటికే అర్బన్ ప్లానింగ్, జీరో ఆవిష్కరణ, అడ్వాన్స్డ్ అస్ట్రానమీ వంటి రంగాల్లో భారత్ ప్రపంచానికి దారి చూపిందని వివరించారు.

ఒకప్పుడు ప్రపంచ జీడీపీలో 40 శాతం వాటా భారత్‌దేనని, 'బంగారు పిచ్చుక'గా పేరొందిన దేశం ఇప్పుడు ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు. హరిత విప్లవం, పారిశ్రామిక విప్లవం తర్వాత టెక్నాలజీ ఆధారిత సేవల రంగంలో భారత్ విప్లవం సాధించిందని చెప్పారు. గూగుల్‌కు సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్‌కు సత్య నాదెళ్ల, ఐబీఎంకు అరవింద్ కృష్ణ వంటి భారతీయులే నాయకత్వం వహించడం దేశ ప్రతిభకు నిదర్శనమన్నారు.

**ఇప్పటికే క్వాంటం స్కిల్ ప్రోగ్రామ్‌కు 54 వేల మంది రిజిస్ట్రేషన్**

ఏపీ అభివృద్ధి ప్రణాళికలను వివరించిన సీఎం, అమరావతిని నాలెడ్జ్ ఎకానమీ, క్వాంటం వ్యాలీగా, తిరుపతిని స్పేస్ సిటీగా, విశాఖను డేటా సెంటర్ల గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. వచ్చే రెండేళ్లలో అమరావతిలోనే క్వాంటం కంప్యూటింగ్ పరికరాల ఉత్పత్తి ప్రారంభిస్తామని, లక్ష మంది క్వాంటం నిపుణులను తయారు చేయడమే లక్ష్యమని తెలిపారు. ఇప్పటికే క్వాంటం స్కిల్ ప్రోగ్రామ్‌కు 54 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం యువత ఆసక్తికి నిదర్శనమన్నారు.

**ఏపీ నుంచి ఎవరైనా నోబుల్ ప్రైజ్ సాధిస్తే వంద కోట్లు**

క్వాంటం కంప్యూటింగ్ వైద్యం, విద్యుత్, వ్యవసాయం, వాతావరణ అంచనాలు, మెటీరియల్స్ డిస్కవరీ వంటి రంగాల్లో మానవాళికి విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందని చెప్పారు. ఏపీ నుంచి ఎవరైనా నోబుల్ ప్రైజ్ సాధిస్తే వంద కోట్లు ఇస్తామని గతంలో ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసిన సీఎం.. క్వాంటం టెక్నాలజీ ద్వారా దీనిని ఎవరైనా అందిపుచ్చుకుంటే వారికి వందకోట్లు ఇస్తామన్నారు. 'ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్'ను భారతీయులు అందిపుచ్చుకోవాలని, ఏపీ ఏ టెక్నాలజీ విప్లవానికైనా నాయకత్వం వహిస్తుందన్నారు. విద్యార్థులు ఈ విజన్‌ను అందిపుచ్చుకుంటే భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అసత్య పుకార్లకు శాశ్వత విరామం కావాలి...

## -దుష్ప్రచారాలు చేస్తే సహించేది లేదుమాజీ ఎంపీ పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక

ఎమ్మిగనూరు డిసెంబర్ 23
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో నా రాజకీయ భవిష్యత్తు ఎదుగుదల,ఎమ్మిగనూరు ప్రజల ప్రేమను ఓర్వలేకే దుష్ప్రచారాలు.బుట్టా రేణుక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్తగా నాపై "పార్టీ మారుతున్నారు", "బీజేపీ-జనసేనలో చేరుతున్నారు" అనే అసత్య పుకార్లు, తప్పుడు ప్రచారాలు కావాలని పునరావృతంగా ప్రచారంచేయబడుతున్నాయి.ఎమ్మిగనూరునియోజకవర్గంలో మా పార్టీ పట్ల,నా పట్ల రోజు రోజుకీ పెరుగుతున్న ప్రజల విశ్వాసం, కార్యకర్తల అండ, నాయకుల ప్రేమను చూసి ఓర్వలేక, కొంతమంది స్వార్థ రాజకీయ శక్తులు, రాజకీయంగా దిగజారిన వ్యక్తులు ఈ నీచమైన దుష్ప్రచారాలకుపాల్పడుతున్నారు. ప్రజలు ఈ కుట్రలను స్పష్టంగాగమనిస్తున్నారనిగుర్తుంచుకోవాలి.నేను పూర్తిగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడిఉన్ననాయకురాలిని. సామాజిక న్యాయం, సంక్షేమ పాలన, బలహీన వర్గాల సాధికారత అనే పార్టీ మూల సిద్ధాంతాలే నా రాజకీయ జీవనానికి దారిదీపాలు.ఈ సిద్ధాంతాలను జీవితాంతం అనుసరిస్తూ ముందుకు సాగడమే నా స్పష్టమైన సంకల్పం. మా పార్టీ సిద్ధాంతాలే నా సిద్ధాంతాలు, మా అధినేత ఆలోచనలే నా రాజకీయ దారిదీపం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, నిర్మాణకర్త, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాపై పెట్టుకున్న అపార విశ్వాసమే నా రాజకీయ జీవితానికి బలం.అదే విశ్వాసంతోనే గతంలో పార్టీ స్టార్ క్యాంపెయినర్గా నియమించి, రాష్ట్రవ్యాప్తంగా అనేక కీలక కార్యక్రమాల్లో బాధ్యతలు అప్పగించారు.బి

అలాగే ఎమ్మిగనూరు నియోజకవర్గసమన్వయకర్తగా పనిచేసే అవకాశం ఇచ్చి, నా పనితీరు, నిబద్ధతపై సంతృప్తి చెంది ప్రస్తుతం కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్తగా నియమించారు. ఇది నాకు దక్కిన గౌరవం మాత్రమే కాదు పార్టీ నాపై ఉంచిన నమ్మకానికి,నాఅంకితభావానికి స్పష్టమైననిదర్శనం.ఇంతటి గౌరవాలు, బాధ్యతలు లభిస్తున్న తరుణంలో నేను పార్టీ మారుతానన్న ప్రచారం పూర్తిగా అవాస్తవం, అర్థహీనమైన కుట్ర మాత్రమే ఇది ప్రజలను తప్పుదోవ పట్టించాలనే రాజకీయ లాభం కోసం చేసే చౌకబారు ప్రయత్నం.ఈరోజూ అదే జరుగుతోంది ప్రజల అక్కసు ఓర్వలేకే ఈ పుకార్లుపుట్టిస్తున్నారు.ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న మా పార్టీ కార్యాలయం యథావిధిగా ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు నిరంతరం అందుబాటులో ఉంది.బి

అదేవిధంగా కర్నూలులో కూడా పార్టీ కార్యాలయం ఉంది అక్కడ అందుబాటులో ప్రజలతో మరింత దగ్గరగా ఉంటున్నాము. ఇవన్నీ పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న సహజమైన, పారదర్శక చర్యలే ఎలాంటి రాజకీయ మార్పులకు సూచన కాదు.బి

ఈ సందర్భంగా అసత్య పుకార్లు పుట్టించి, కావాలనే దుష్ప్రచారాలు చేస్తున్న వారికి ఒకటే సూటిగా హెచ్చరిస్తున్నాను రాజకీయ లబ్ధి కోసం అబద్ధాలు ప్రచారం చేయడంమానుకోవాలి.వాస్తవాలను వక్రీకరించి ప్రజల్లో అపోహలు కలిగించే ప్రయత్నాలు కొనసాగిస్తే, వాటిని సహించేది లేదు.







మీరు దీన్ని వార్నింగ్గా, అభ్యర్థనగా లేదా వాస్తవాల హెచ్చరికగా తీసుకోండి %-% మీ ఇష్టం. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు.ఎవరు నిజాయితీగా ఉన్నారో, ఎవరు కుట్రలు చేస్తున్నారో వారికి స్పష్టంగా తెలుసు. ప్రజలే మీ అసత్యాలను గుర్తించి తగిన విధంగాస్పందిస్తారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం, మా అధినేత వైఎస్ జగన్మోహన్.రెడ్డినాయకత్వంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు మేము ఎల్లప్పుడూ అండగా, అందుబాటులో ఉంటాం. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ ఆదేశాలకు లోబడి, పార్టీ బలోపేతమే మా ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతాం.బుట్టా రేణుకవైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త,

# ఉన్నతమైన ఆశయాలు కోసం పనిచేయాలి -పూర్ణ చంద్రరావు



శ్రీకాకుళం
బహుజనులు ఉన్నతమైన ఆశయాలు కోసం పనిచేయాలని ఆల్ ఇండియా బహుజన సమాజ్ వాది పార్టీ జాతీయ నాయకులు, మాజీ డి జీ పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు. ఈరోజు ఉదయం పట్టణం లోగల స్థానిక పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు తో సమావేశామయ్యారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు రాజకీయంగా అన్యాయం జరుగుతోందని అయన అన్నారు.సామజిక సమస్యలపై పార్టీ తరుపున పోరాటం చేయాలనీ పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్రలో స్థానికేతరుల ప్రాభల్యం పెరుగుతోందని దీనివలన స్థానికులుకు రాజకీయ ప్రాధాన్యత దక్కట్లేదని, స్థానికులకే ఎం పి, ఎమ్ ఎల్ ఎ టికెట్ ఇచ్చే విధంగా పోరాటం చేయాలని అయన పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు ఎమ్ వి. మల్లేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా మరియు అర్బన్ లో వివిధ అనుభంద సంఘాలును ఏర్పాటుచేసి పార్టీ ను బలోపేతం చేస్తామని తెలిపారు. జిల్లా కార్యదర్శి ఆర్ చిన్నారావు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కొరకు పార్టీ నాయకులు చెప్పిన విధంగా పార్టీని అంచెలంచెలుగా బలోపేతం చేస్తామని. తెలిపారు ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు నర్సింగ్ యాదవ్ మాట్లాడుతూ పలు సూచనలు తెలియజేశారు ఈ సమావేశంలో ఎస్ చిన్నారావు సత్యనారాయణ చైతన్య తిరుపతిరావు నాగభూషణ్ నలబారిక శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# అకస్మాత్తుగా తనిఖీలు చేపట్టిన జిల్లా కలెక్టర్ ఎ.సిరి

ఎమ్మిగనూరు డిసెంబర్ 23 మంత్రాలయంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన కర్నూలు జిల్లాకలెక్టర్ఏ.సిరి,మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి అనంతరం ప్రత్యేక అవసరాల పిల్లల అభివృద్ధి కోసం ఏర్పాటు చేయనున్న"భవిత సెంటర్" భూమి పూజ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు.భవిత సెంటర్ ద్వారా ప్రత్యేక అవసరాల పిల్లలకు విద్య, శిక్షణ, థెరపీ సేవలు అందించి ఆత్మవిశ్వాసంతో సమాజంలో నిలబడే అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు టిడిపి ఇన్చార్జ్ జడ్పీ హైస్కూల్రామచంద్ర నగర్లో శానిటేషన్ పరిస్థితులు ఎమ్మిగనూరు రోడ్డు హౌసింగ్ కాలనీ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.లోపాలపై చర్యలుతీసుకోవాలనిప్రజలకు న్యాయం జరిగేలా చూడాలనిఅధికారులను ఆదేశించారు.అలాగే జడ్పీ హైస్కూల్లో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం తిని, భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించి రుచి చూసారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందాల్సిందేనని స్పష్టం చేశారు.

మంత్రాలయం నియోజకవర్గంలో భవిత సెంటర్ ఏర్పాటు

సంక్షేమ పాలనకు నిదర్శనంగాప్రతి ఒక్కరి జీవితానికి విలువ ఇచ్చే ప్రభుత్వ ఆలోచనకు ప్రతీకగా నిలవనుంది.ఈ కార్యక్రమాల ద్వారాప్రత్యేక అవసరాల పిల్లల తల్లిదండ్రుల్లో భరోసా ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకంమరింత బలపడిందని





తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్మశాన భూమి కబ్జా. చేశారంటూఆరోపణలు

## -వాస్తవాలు తెలుసుకొని మాట్లాడండి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి








ఎమ్మిగనూరు డిసెంబర్ 23
మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి కుమారుడు రాష్ట్ర కార్యదర్శి శ్రీ కే.ఎర్రకోట జగన్మోహన్ రెడ్డిఎమ్మిగనూరు పట్టణంలో స్మశాన భూమి కబ్జా చేసి విక్రయించారంటూ వైఎస్ఆర్సిపి కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక, ఆమె భర్త బుట్టా శివ నీలకంఠలు చేసిన ఆరోపణలుఅవాస్తవంవాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాము అని,వారు ఆరోపణలు చేసిన సర్వే నంబర్ భూమిపై సమగ్రంగా వివరణ గా పట్టణంలో సర్వే నంబర్ 171ని 1996 సంవత్సరంలో సబ్ డివిజన్ చేయడం జరిగింది1996 సంవత్సరంలో 2.87 ఎకరాలను సబ్ డివిజన్ చేశారు. అందులో సర్వే నెంబర్ 171/%ూ, 171/దీ% సబ్ డివిజన్ చేయడం జరిగింది. 171/%దీ% లో 72 సెంట్లు స్మశాన వాటికకు, 33 సెంట్లు విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణానికి, 72 సెంట్లలో సీతారామాంజనేయ దేవాలయం తో పాటు వికలాంగులకు, మరో గుడి నిర్మాణం చేపట్టడం జరిగింది. అదేవిధంగా. మైనారిటీ కాలనీ కాలనీకి వెళ్లేందుకుగాను 42 సెంట్లు కేటాయించడం జరిగిందిసర్వే నంబర్ 171/%ూ% లో ఉన్న 66 సెంట్లు గడిగే గంగమ్మ %ఎ/శీ% ఏకాంబరప్ప 1996వ సంవత్సరంలో కొనుగోలు చేశారుఆమె 66 సెంట్లు తన కుమారుడైన రామలింగప్పకు వ్రాసి ఇవ్వడం జరిగింది. ఆయనకు ఉన్న ముగ్గురు కుమారులు కే రమేష్, కే నాగేష్, కే శంకర్లు తండ్రి ద్వారా వచ్చిన ఆస్తిని విక్రయించుకున్నారుఅందులో 50 సెంట్ల భూమిని 2/08/2016లో మహమ్మద్ అబ్దుల్ రవుఫ్ అనే వ్యక్తికి విక్రయించారు. ఆ భూమికి సంబంధించి ఆయన పట్టాదార్ పాస్ బుక్ చేయించుకోవడంతో పాటు నాడే ఆన్లైన్లో ఎక్కించుకోవడం జరిగిందిఅదేవిధంగా మిగిలిన 16 సెంట్ల భూమిని కుమ్మరి వెంకటేష్, మాల నరసన్న లకు 30/09/2020 సంవత్సరంలో రామలింగప్ప కుమారులువిక్రయించారుఅయితే మహమ్మద్ అబ్దుల్ రవు ఫ్ కొన్న భూమి 50 సెంట్లు 16/ 3/ 2021న ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన కబీర్ కు జి.పి చేసి విక్రయించడం జరిగింది. కబీర్ నుండి 50 సెంట్ల భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారి మునగాల సుధాకర్ రెడ్డి 20/9 /2021 న కొనుగోలు చేసిరిజిస్ట్రేషన్. చేయించుకోవడంజరిగిందిమునగాల సుధాకర్ రెడ్డి నుండి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి గారికి 14/ 9/ 2023న 25 సెంట్ల భూమిని మాత్రమే కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగింది. అదేవిధంగా కుమ్మరి వెంకటేష్, మాల నరసన్నల నుండి ఒక్కొక్కరు 6.50 సెంట్ల భూమిని 16.2.202న కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారుఈ విధంగా ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి 25 సెంట్లు భూమిని మరియు 6.50 సెంట్ల భూమిని కొనుగోలు ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందే కానీ ఎవరిని బెదిరించి కానీ అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం కానీ ఆక్రమణకానీచేయలేదుమొత్తం 31.50 సెంట్ల భూమిని భూ యజమానుల నుండే కొనుగోలు చేశామే, కానీ స్మశాన వాటిక భూమిని మాత్రం కబ్జా చేయలేదు ఆ అవసరం మాకు లేనే లేదు అని మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి తనయుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి మీడియా సమక్షంలోతెలిపారులిఇలాంటి తప్పుడు ఆరోపణలు చేసిన వాళ్లకు పుట్టగతులు ఉండవని ఘాటుగాసమాధానమిచ్చారుతప్పుడుఆరోపణలునిజాలుబయటపెట్టాం

# శ్రీ నీలకంటేశ్వర స్వామికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

## -మాజీ ఎంపీపార్లమెంట్ సమన్వయకర్త బుట్ట రేణుక దంపతులు

ఎమ్మిగనూరు డిసెంబర్ 23 ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దివ్య ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతోపులకరించింది.అనంతరం జనవరి 5వ తేదీన ఘనంగా జరగబోయే శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి మహా జాతర రథోత్సవాన్ని పురస్కరించుకుని రథం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దర్శనం చేసుకున్నారు.ఈ మహోత్సవం ప్రశాంతంగా, విజయవంతంగానిర్వహించబడాలని, ఎమ్మిగనూరు ప్రజలందరికీ శాంతి,సౌభాగ్యం,సుఖసమృద్ధులు కలగాలని స్వామివారిని మనస్ఫూర్తిగా ప్రార్థించారు.ఈ పవిత్ర కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి, ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, చేనేత జిల్లా అధ్యక్షులు ఎం.కె. శివప్రసాద్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు దొరబాబు నాయుడు, మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్




బేగ్, ఎస్సీ సెల్ జిల్లా కార్యకర్గ సభ్యులు కోరిశెట్టి మధుబాబు,సోషల్.మీడియా జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్, నియోజకవర్గ చేనేత అధ్యక్షులు మీసాల బండ శివ నీలకంఠ, నందవరం మండల డాక్టర్ విభాగ అధ్యక్షులు నరహరి రెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు లతా రెడ్డి, పట్టణ యువజన విభాగ అధ్యక్షులు బోయరాజు, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, పట్టణ ప్రధాన కార్యదర్శులు గడ్డం అంజి, కరే రాము, పట్టణ కార్యదర్శులు గురువ మా భాష, జెరుబండి రఘువీర, 2వ వార్డు ఇంచార్జ్ చంద్ర మాజీ కౌన్సిలర్ మల్లీ, దైవందిన్నే నాగరాజు, ఎమ్మిగనూరు మండల కార్యదర్శి బోయ బజారి, మిట్ట సోమాపురం నరసింహులు,కోటేకల్ పాపన్న, ఇబ్రహీం, తిమ్మాపురంవీరాంజనేయులు, బనవాసి ఫారం రాజ్ కుమార్, కనకవీడు చంద్రశేఖర్ ఆచారి,రవి కుమార్, బండారి యోహాను, బండారి అనూక్, కదిరికోట ప్రేమ్ సాగర్, బండారి చక్రవర్తి, నెరడుప్పల బూత్ అధ్యక్షులు ఉసేనప్ప, పట్టణ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు మంజునాథ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.బి



అక్షర విజేత
బుధవారం 24 డిసెంబర్ 2025

# శ్రీ వివేక డిగ్రీ కళాశాలలో ఉల్లాసంగా ఫేర్వెల్ డే వేడుకలు








కందుకూరు,
కందుకూరు పట్టణంలోని ఓ.వి రోడ్ నందు ఉన్న బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల వారి శ్రీ వివేక డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన

ఫేర్వెల్ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలతో కళాశాల ప్రాంగణంలో ఆకర్షణీయంగా నిలిచారు.కోలాటం,నృత్య, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ కర్తవ్యాన్ని గుర్తు తెచ్చుకొని మెలగాలని అలాగే తల్లి దండ్రుల కష్టాలను గుర్తు చేసుకుని వారు మీ మీద పెట్టుకున్న ఆశలను, ఆశయాలను నెరవేర్చుకునేలా క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత మైన స్థానాలలో స్థిరపడాలని విద్యార్థులకి సూచించారు.కళాశాల విజయపథంలో ముందుకు పోయేందుకు కారకులుగా నిలుస్తున్న తోటి యాజమాన్య సిబ్బందికి,ఉపాధ్యాయ సిబ్బంది కి,తల్లిదండ్రులకి ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే కార్యక్రమానికి విచ్చేసిన బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు లు వారి విలువైన సందేశాలను విద్యార్థులకు తెలియజేశారు.అనంతరం అత్యధిక మార్కులు తెచ్చుకున్న మెరిట్ స్టూడెంట్స్ కు,కళాశాల ఉపాధ్యాయ సిబ్బందికి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ వివేకా డిగ్రీ కళాశాల ఉపాధ్యాయ సిబ్బంది, బిఆర్ ఆక్స్ ఫర్డ్




ఐఐటి %డ% మెడికల్ అకాడమీ సిబ్బంది,బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ సిబ్బంది,డీన్స్,ప్రిన్సిపాల్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాపయ్య కాలనీని పరిశీలించిన ఎన్విరాన్ మెంట్ అధికారులు



ఆలమూరు, : మండల కేంద్రమైన ఆలమూరు పాపయ్య కాలనీని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎమ్. బి.ఎస్.శంకర్రావు, ఏఈ
శ్రీ ఫణీత పరిశీలించారు. రైస్ మిల్లుల కాలుష్యంతో నిత్యం అనేక ఇబ్బందులు పడుతున్నామని, శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధులతో బాధపడుతున్నామని కాలనీవాసులు ఇచ్చిన ఫిర్యాదుపై పరిశీలనకు వారు వచ్చారు. కాలనీ వాసులతో మాట్లాడి వారి ఇబ్బందులన్నీ తెలుసుకున్నారు. పలు గృహాలకు వెళ్లి కాలుష్యం వల్ల వెలువెత్తిన దుమ్ము, ధూగరలను పరిశీలించారు. శ్వాస కోశ వ్యాధులతో బాధపడుతున్న మహిళలు తమ ఆవేదనను వారి వద్ద వ్యక్తం చేశారు. కొందరు చర్మ వ్యాధులతో బాధపడుతున్న తీరును సైతం వివరించారు. తమకు న్యాయం చేయాలని కాలనీవాసులు అధికారులను కోరారు. మొత్తం అన్ని అంశాలు పరిశీలించామని, ఉన్నతాధికారులకు నివేదిస్తామని అధికారులు తెలిపారు.

# ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యం: సబ్ కలెక్టర్ హిమవంశీ

కందుకూరు,



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘100 డేస్ యాక్షన్ ప్లాన్’లో భాగంగా కందుకూరు సబ్ కలెక్టర్ డి. హిమవంశి మంగళవారం స్థానిక ప్రభుత్వ బాయ్స్ హైస్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఆయన పదవ తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలను, పరీక్షలకు వారి సన్నద్ధతను స్వయంగా పరిశీలించారు.

పాఠశాలలో జరుగుతున్న ఇంగ్లీష్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, విద్యార్థుల ప్రశ్నాపత్రాలను మరియు వారు రాస్తున్న సమాధాన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల చేతిరాత, ప్రెజెంటేషన్ మరియు సమాధానాల సరళిపై టీచర్లకు పలు సూచనలు చేశారు.

తాను సందర్శించిన సమయంలో విద్యార్థుల పరీక్షకు అంతరాయం కలగకుండా చూసేందుకు, తాను కేటాయించిన సమయాన్ని అదనంగా విద్యార్థులకు ఇవ్వాలని అక్కడి ఇంగ్లీష్ ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని సూచించారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదివి, పక్కా ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం కావాలని కోరారు. ముఖ్యంగా కఠినమైన సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి, మంచి గ్రేడ్లు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.సబ్ కలెక్టర్ విద్యార్థులతో కాసేపు ముచ్చటించి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులను వినియోగించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండలం ఎంఈఓ 2 కే సుబ్బారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి , ఫస్ట్ అసిస్టెంట్ ఎం రమణయ్య , స్టాఫ్ సెక్రటరీ చిత్తూరు వెంకటేశ్వర్లు ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఎస్ మాధవ రెడ్డి, కే రాంబాబు , ఐ వి బి మురళీధర్ రావు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.?

# గొల్లపల్లిలో ‘రైతన్న మీకోసం’: వచ్చే ఏడాది నాటికి వెలుగొండ జలాలు

**- ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి -గ్రీన్ ఫీల్డ్ హైవే ని గత ప్రభుత్వం అడ్డుకొని తర్లుపాడు మండల అభివృద్ధి కుంటు పడేల చేసింది ఎమ్మెల్యే కందుల**

తర్లుపాడు
: రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటిని పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి అన్నారు. తర్లుపాడు మండలం గొల్లపల్లి పంచాయితీలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘రైతన్న మీకోసం’ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు.మన పూర్వీకులు ఆరికలు, కొర్రలు, సజ్జలు, జొన్నలు వంటి తృణధాన్యాలను సాగు చేయడం వల్ల ఎంతో ఆరోగ్యంగా, దృఢంగా ఉండేవారని ఎమ్మెల్యే గుర్తుచేశారు.తృణధాన్యాల సాగుకు పెట్టుబడి తక్కువని, రైతులు వీటిపై దృష్టిపెట్టాలనికోరారు.కూటమిప్రభుత్వంతృణధాన్యాలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా చిన్నపాటి పరిశ్రమల స్థాపనకు సబ్సిడీలు ఇచ్చి రైతులను ఆర్థికంగా బలోపేతంచేస్తామన్నారు.ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహిస్తూ ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులుసద్వినియోగంచేసుకోవాలనిపిలుపునిచ్చారు.తర్లుపాడు మండలానికి వెలుగొండ జలాలు తెచ్చేందుకు తాము చేసిన పోరాటాన్ని ఎమ్మెల్యే వివరించారు. వచ్చే ఏడాది లోపు వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి, రైతులకు సాగునీరు అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు.మార్కాపురం ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లాగా ప్రకటిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం పట్ల గొల్లపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా సీఎం చిత్రపటానికి గ్రామ ప్రజలుపాలాభిషేకంనిర్వహించారు.అనంతరం ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు
ఈకార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, మాజీ జడ్పిటి సి రావి బాషాపతి రెడ్డి టిడిపి మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, సీనియర్ నాయకులు కంచర్ల కాశయ్య, క్లస్టర్ ఇంచార్జ్ మేకల వెంకట్, చింతలపూడి వెంకటేశ్వర్లు, వేసేపోగు జాన్, కొలగట్ల నారాయణ రెడ్డి, సానికొమ్ము కోటిరెడ్డి, ఐ టీడీపీ మండల ఉపాధ్యక్షుడు దాసు, ఈర్ల వెంకట య్య, నంద్యాల





కాశయ్య, నంబుల లక్ష్మయ్య, పసల వెంకటేశ్వర్లు, గుర్రపుశాల నరసింహ, కందుల చిట్టిబాబు, నాగ తిరుపతయ్య షేక్ ఖాసీం వలి, వ్యవసాయ శాఖ అధికారులు , రైతులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన గుడ్లూరు కానిస్టేబుల్ నిడమానూరి హరిబాబు

గుడ్లూరు,




ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న ఒక పేషెంట్ కి హార్ట్ సర్జరీ నిమిత్తం అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరమని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యుడు కందుకూరు కొత్త కుమ్మరిపాలెంకి చెందిన గుడ్లూరు పోలీస్ స్టేషన్ లో పనిచేసే కానిస్టేబుల్ నిడమానూరి హరిబాబు వెంటనే స్పందించి గుడ్లూరు నుండి ఒంగోలు వెళ్లి రక్తదానం చేశారు.ఈ సందర్భంగా అత్యవసర పరిస్థితుల్లో ఆదుకుని రక్తదానం చేసిన కానిస్టేబుల్ హరిబాబుకి పేషెంట్ తరపు బంధువులు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ చెన్నా వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ హరిబాబు గతంలో అనేక సార్లు ఇలా రక్తదానం చేసి ఎంతోమంది ప్రాణాలు కాపాడారని గుడ్లూరు నుండి ఒంగోలు వెళ్లి రక్తదానం చేసిన వారి యొక్క సేవా దృక్పథాన్ని ప్రశంసించారు. కందుకూరు సబ్ డివిజన్ పోలీసులు విరివిగా రక్తదానం చేస్తూ ఎంతోమంది ప్రాణాలను కాపాడుతున్నారని వారిని ఆదర్శంగా తీసుకుని ఆరోగ్యవంతమైన యువత అందరూ రక్తదానానికి ముందుకు రావాలని కోరారు.

# కందుకూరు ఐరన్ మ్యాన్ షేక్ అలీమ్ - మిస్టర్ ఆంధ్ర పోటీల్లో సెకండ్ విన్నర్ గెలుపు

## త్వరలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో మరింత కష్టపడి గోల్డ్ మెడల్ సాధించడమే నా లక్ష్య సాధన- షేక్ అలీమ్

కందుకూరు,
శ్రీకాకుళం జిల్లా తగరపువలసలో జరిగిన మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీలలో కందుకూరు పట్టణం సంతోష్ నగర్‌కు చెందిన షేక్ అలీమ్ తన అద్భుత ప్రతిభతో సెకండ్ విన్నర్‌గా నిలిచి కందుకూరుకు గర్వకారణంగా మారాడు.నిరంతర సాధన, క్రమశిక్షణతో బాడీ బిల్డింగ్‌లో ముందుకు సాగుతున్న అలీమ్‌కు ఆయన తండ్రి షేక్ కరిముల్లా (డిష్ భాషాగా గుర్తింపు పొందిన వారు) అందిస్తున్న సంపూర్ణ సహకారం, ప్రోత్సాహమే ఈ విజయానికి బలమైన ఆధారం అని ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.తండ్రి ఆశీస్సులు, కుటుంబ సభ్యుల అండతో అలీమ్ ఈ స్థాయికి చేరుకున్నారు.ఈ సందర్భంగా షేక్ అలీమ్ మాట్లాడుతూ,
“మిస్టర్ ఆంధ్ర పోటీల్లో సెకండ్ విన్నర్‌గా నిలవడం నాకు ఎంతో ఆనందాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఈ విజయం వెనుక నా తల్లిదండ్రుల ఆశీస్సులు, ముఖ్యంగా నాన్న షేక్ కరిముల్లా నిరంతర సపోర్ట్ ఉంది. ప్రతి రోజు కఠినంగా శ్రమిస్తూ, క్రమశిక్షణతో సాధన చేయడం వల్లే ఈ స్థాయికి చేరుకున్నాను.త్వరలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో మరింత కష్టపడి గోల్డ్ మెడల్ సాధించడమే నా లక్ష్య సాధన.నా విజయాలతో కందుకూరు పేరును రాష్ట్ర, జాతీయ స్థాయిలో గర్వంగా నిలబెడతాను. నన్ను ప్రోత్సహించిన గురువులు, మిత్రులు, కందుకూరు ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు అని



తెలిపారు.క్రీడలతో పాటు ఉన్నత విద్యను సమన్వయం చేస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న షేక్ అలీమ్‌ను ప్రజలు అభిమానంగా కందుకూరు ఐరన్ మ్యాన్’ గా పిలుచుకుంటున్నారు.



అలీమ్ సాధించిన ఈ విజయం కేవలం వ్యక్తిగత ఘనత మాత్రమే కాకుండా, మొత్తం కందుకూరుకు గర్వకారణంగా నిలుస్తోంది.

# కందుకూరు బి.ఆర్. ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

కందుకూరు,




కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్డులో ఉన్న బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలను మంగళవారం వైభవంగా నిర్వహించారు.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాస్టర్ భాస్కర్ పవిత్ర గ్రంథంలోని దేవుని మాటలను ప్రతి విశ్వాసి ఆచరించి, ఇరుగుపొరుగు వారికి సహాయపడాలని విద్యార్థులకు సూచించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.?ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ ఏసుక్రీస్తు సూచించిన శాంతి, కరుణ, ప్రేమ మార్గాలను అనుసరించడం ద్వారా ఉన్నతంగా జీవించగలమని సందేశం ఇచ్చారు.?సంస్థ డైరెక్టర్ జి.బాల భాస్కర రావు మాట్లాడుతూ బాలయేసు జననం లోకానికి వెలుగును నింపిందని, ఏసుక్రీస్తు బోధనలు అనుసరించదగిన మార్గదర్శకాలని పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి పరస్పరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.




–ఈ వేడుకలలో విద్యార్థులు ప్రదర్శించిన ‘క్రీస్తు జననం’ నాటక ప్రదర్శన, అభినయ నృత్యాలు మరియు శాంటా క్లాజ్ వేషధారణలు అందరినీ విశేషంగా ఆకర్షించాయి.
–ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి.నరేంద్ర బాబు,పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆదర్శ దంపతుల మృతితో బుర్రిలంక గ్రామంలో విషాదం.

కడియం
భార్యాభర్తల మధ్య ప్రేమానుబంధాలు కనుమరుగుతున్న ప్రస్తుత తరుణంలో భర్త మృతి చెందాడనే బాధతో వారం రోజులకే భార్య మృతి చెందిన సంఘటన కడియం మండలం బుర్రిలంక గ్రామంలో చోటుచేసుకుంది. బుర్రిలంక గ్రామవాసి శివరామ నర్సరీ అధినేత పాఠంశెట్టి రామారావు (98) ఈ నెల 15 న వృద్ధాప్యంతో మృతి చెందారు. పెద్దకార్యం నిర్వహణకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంతలో భర్త మరణించాడనే బాధతో మంగళవారం అతని వెంకటలక్ష్మి (90 )కూడా ప్రాణాలు విడిచారు. ఈ దంపతులిద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉండేవారనీ, వారం వ్యవధిలో ఇరువురు తనువు చాలించడం పై చర్చనీయాంశంగా మారింది. వీరికి ముగ్గురు కుమారులు, అయిదుగురు కుమార్తెలు ఉన్నారు. అలాగే పదుల సంఖ్యలో మనుమలు, మనుమరాళ్ళు, మునిమనవళ్లు, మునిమనుమరాళ్లు ఉన్నారు.



# ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ ను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలి.

## -ఇబ్రహీంపట్నం బిజెపి పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

చిరు వ్యాపారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ ను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలి అని ముత్యాల మహేందర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మంచాల రోడ్డులో గల ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ ను రైతులకు, చిరు వ్యాపారులకు వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని ఇబ్రహీంపట్నం బిజెపి పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ భవనం నిర్మాణం సందర్భంగా అక్కడ నిత్యం కూరగాయలు, పండ్లు, స్కూలు అమ్మే చిరు వ్యాపారులను ఇక్కడ అమ్మరాదని ప్రభుత్వం చెబుతుంది. కానీ వారికి అమ్ముకోవడానికి సరైన చోటును మాత్రం చూపించలేకపోతున్నారు.





ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ కు కనీసం సౌకర్యాలు అయినటువంటి మూత్రశాలలు, తాగునీరు కల్పించాలి అని బిజెపి పార్టీ తరపున బిజెపి నాయకులు మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం ఇచ్చి సమస్యలు వివరించిన ఏలాంటి ఫలితం మాత్రం రాలేదు. తాత్కాలిక సూచనలు నిర్మిస్తామన్న మున్సిపల్ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నిత్యం కూరగాయలు అమ్ముకునే మహిళ వ్యాపారులు మూత్రశాలలు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కోట్ల రూపాయలు వేచించి నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ మడిగలలో చిరు వ్యాపారులకు వెంటనే చోటు కల్పించాలని లేనియెడల ఈ అంశంపై ఎంతవరకైనా పోరాటానికి బిజెపి పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు.

# ఉద్యమాలకు భయపడని పార్టీ బీఆర్ఎస్

## బిఆర్ఎస్ తోనే గ్రామాల అభివృద్ధి- గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి

అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుకునూరు పల్లి మండలంలోని మంగోల్ బొప్పాయిపల్లి గ్రామాల నూతన బిఆర్ఎస్ సర్పంచులు దమ్మకపల్లి కర్ణాకర్ సంపత్ లు వంటేరు ప్రతాప్ రెడ్డిని కలవడం జరిగింది. మంగోల్ బొప్పాయిపల్లి గ్రామాల సర్పంచ్ లు కర్ణాకర్ సంపత్ లతో పాటు నూతనంగా ఎన్నికైన వార్డు మెంబర్లను గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం లో అత్యధిక స్థాయిలో 92 గ్రామాలలో సర్పంచ్ లుగా గెలవడం జరిగింది అన్నారు.

గజ్వేల్ నియోజకవర్గం లో గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి సంక్షేమం జరిగిందని తెలిపారు. ఈ ప్రస్తుత%శీ% కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కుంటిపడిందని అభివృద్ధి సంక్షేమం శూన్యమని తెలిపారు. బిఆర్ఎస్ తోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని రాబోయేది కెసిఆర్ ప్రభుత్వమేనని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులు గెలిచిన సర్పంచులను ప్రలోభాలకు గురి చేస్తున్నారని బ్లాక్మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ తో అభివృద్ధి ఎప్పటికీ జరగదని కాంగ్రెస్ అంటేనే స్కాములు స్కీములు బ్లాక్మెయిల్ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ గా కాంగ్రెస్ ఉంటుందని తెలిపారు. రైతులకు యూరియాను కూడా సరఫరా చేయని అసమర్ధ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అమలుకాని 420 హామీలు ఇచ్చి



అమలుకాని 6 గ్యారంటీలు ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోలా సద్గుణ రవి మాజీ సర్పంచ్ ఆప్షన్ నెంబర్ సలీం మాజీ సర్పంచ్ కోల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి, అహ్మద్, రెడ్డమైన రవి, కనకరాజు, నరసింహారెడ్డి, బాబు, భాను, కర్ణాకర్ గౌడ్ నాగరాజు, సుదర్శన్, బ్రహ్మాచారి, రవి తదితరులున్నారు

## తానా సహకారంతో 2600 మంది విద్యార్థులుకి పదో తరగతి

# స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ కార్యక్రమం..

### -తానా సేవలు అభినందనీయం.. రోటరీ క్లబ్ జిల్లా కమిటీ సభ్యులు ఎం ఎం సక్సే నా..

రేపల్లె

రేపల్లే, నగరం, చెరుకుపల్లి, నిజాంపట్నం, భట్టిప్రోలు 5 మండలాలు పరిధిలో ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్, గురుకుల హైస్కూల్ లో 2700 మంది పదోతరగతి విద్యార్థులకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆర్థికసహకారంతో ఉపాధ్యాయు లు మేధావులచే తయారుచేసిన 2026, యుటిఎఫ్ టెన్త్. స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేయటం జరిగింది. ఉల్లిపాలెం హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు వై.రాజేశ్వరి అధ్యక్షత వహించారు, ముఖ్య అతిథులుగా. రోటరీ క్లబ్ జిల్లా సభ్యలు ఏంఏం. సక్సేనా, నగరం ఏంఈఓ కోటేశ్వరరావు, రేపల్లె ఏంఈఓ కే.సురేష్, రిటైర్డ్ ఏంఈఓ కె.హరిబాబు, యూటీఎఫ్ నాయకులు రిటైర్డ్ ఉపాధ్యాయులు జి.సుబ్రమణ్యం, సీఐటీయూ జిల్లా కోశాధికారి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ తానా గ్రామీణ ప్రాంతంలో పేద విద్యార్థులాకు సహకారం అందించే ఉద్దేశంతో పెద్ద మొత్తంలో ఆర్థికంగా సహాయపడుతు అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్నారు, విద్యార్థులుకి ఉపయోగపడే కార్యక్రమం అందరు ఉపయోగించుకోవాలి అని అన్నారు, ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎంవి.సుబ్రహ్మణ్యం, యూటీఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, కె.వెంకయ్య, వి.సుబ్బారావు, రోటరీ క్లబ్ సభ్యులు జి.శ్రీనివాసరావు, టిఎస్.రామకృష్ణ, కృష్ణ, ఉల్లిపాలెం స్కూలు ఉపాధ్యాయ సిబ్బంది జి.మాణిక్యారావు, కిషోర్, సహదేవరావు, చెక్క.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా భైరపోగు లక్ష్మన్న అంత్యక్రియలు

## నివాళులర్పించిన రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు....

పత్తికొండ

పత్తికొండ: ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) పత్తికొండ నియోజకవర్గ అధ్యక్షులు బి.ఎం.సాల్ రంగడు తండ్రి భైరపోగు లక్ష్మన్న సోమవారం తుదిశ్వాస విడిచారు. మంగళవారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల అశ్రునయనాల మధ్య ఆయన అంత్యక్రియలు



శాస్త్రోక్తంగా నిర్వహించారు. లక్ష్మన్నకు భైరపోగు రంగస్వామి భైరపోగు, ముద్దు రంగడు, ఏపీయూడబ్ల్యూజే పత్తికొండ నియోజకవర్గ అద్యక్షుడు భైరపోగు సాల్ రంగుడు భైరపోగు పాండురంగడు కూతురులు రంగమ్మ, నడిపి రంగమ్మ, చిన్న రంగమ్మ తో సహా నలుగురు కుమారులు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. లక్ష్మన్న మృతి విషయం తెలుసుకున్న పలువురు రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు ఆయన నివాసానికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సిపిఐ రైతు సంఘం రాష్ట్ర నాయకులు రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, వైసీపీ నాయకులు ఎస్. రామచంద్ర రెడ్డి టీడీపీ ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల తిరుపాలు, దళిత సమైక్య నాయకులు ముత్యాల జయన్న, తామసు తదితరులు సందర్శించి, బి.సాల్ రంగడును మరియు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మన్న ఆత్మకు శాంతి చేకూరాలని వారు ప్రార్థించారు. ?నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజా సంఘాల ప్రతినిధులు మరియు నియోజకవర్గ విలేఖరులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హల్లులు ఆనందు, పాండు, మనవులు రాజశేఖర్, వీరేంద్ర, ప్రవీణ్ కుమార్, వీరాంజనేయులు, సాగర్, అభిలాష్, మహిధర్, సంతోష్, అరుణ్ చరణ్, ఆర్థిక్. సోనీ, స్నేహ, బంధుమిత్రులు నాగయ్య, రంగన్న, నరసింహులు, రామంజని, వెంకటేశు, రఘువీరా తదితరులు పాల్గొన్నారు.



# ఆన్లైన్ డిబేట్ లో పాల్గొన్న ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు

అక్షర విజేత: చిగురుమామిడి

వారధి ఫౌండేషన్, తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి డిబేట్ ఆన్లైన్ లో పర్యావరణం సుస్థిరాభివృద్ధి అను అంశంపై నిర్వహించారు. ఇందులో ముల్కనూర్ మోడల్ స్కూల్ కు చెందిన 3 విద్యార్థులు పాల్గొని తృతీయ స్థానాన్ని పొందారు. రాష్ట్రస్థాయి డిబేట్లో పాల్గొన్న విద్యార్థులు అశ్వంత్ రెడ్డి, అనుశ్రీ, వైష్ణవి లకు 500 రూపాయలు నగదు బహుమతి, ప్రశంసా పత్రాన్ని పొందారు.

రాష్ట్రస్థాయి డిబేట్లో పాల్గొని తృతీయ స్థానం పొందినందుకు గాను విద్యార్థులను గైడ్ టీచర్ సయ్యద్ ఇర్షాద్ అలీ లను ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ అభినందించారు.

# పశువులకు నట్టల నివారణ మందుల పంపిణి



అక్షరవిజేత మామడ: మండలం లోని పొన్కల్ గ్రామం లో మంగళవారం రోజున సర్పంచ్ చిట్యాల లక్ష్మీ రాజారెడ్డి, ఉపసర్పంచ్ పార్పెల్లి రాజారెడ్డి ఆధ్వర్యం లో నట్టల నివారణ మందుల పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా పశువైద్యాధికారి డా. బలీగ్ అహ్మద్ జీవాల పెంపకందారులతో మాట్లాడుతూ నట్టల నివారణ మందులు వేయడం వలన గొర్లు మేకలు ఆరోగ్యకరం ఉంటాయని లేకుంటే ఆకలి మందగించి మేత మేయకపోవడం బక్కచిక్కి పోతాయని సూచించారు. మెరుగైన ఉత్పాదకత, రైతుల అవగాహన కోసం నులి పురుగుల నివారణ ఆవశ్యకత వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పొన్కల్ పశు వైద్యాధికారి మహ్మద్ షహిరియర్ తో పాటు పశువైద్య సిబ్బంది, గొర్ల కాపరులు, గ్రామస్తులున్నారు.



# నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

అక్షర విజేత గజ్వేల్ :

సిద్దిపేట జిల్లా మర్కూక్ పివిసి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గొర్రెలు మేకలకు నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మర్కూక్ గ్రామ సర్పంచ్ బుల్లె రాణి మల్లేష్ పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా గొర్రెలు మేకలకు నులి పురుగులు నిర్మలన మందులు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరు కూడ గొర్రెలకు మేకలకు నులి పురుగులు నిర్మలన మందులు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలొ ఉప సర్పంచ్ సాయిని మహేష్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, వార్డు సభ్యులు జితేందర్ రెడ్డి, కల్పన రాజు, దివ్య శేఖర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, అంజిరెడ్డి, బాపు రెడ్డి సంజీవ రెడ్డి, రైతులు పాపయ్య గొర్రెల కాపరులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపన్న హస్త మిత్ర బృందం 116 సహాయ కార్యక్రమం

అక్షర విజేత గజ్వేల్ :



ఆపన్న హస్త మిత్ర బృందం 116 సహాయ కార్యక్రమము, గజ్వేల్ ఆపన్న హస్త మిత్ర బృందం కార్యాలయం వద్ద జరిగింది. బంగ్లా వెంకటాపూర్ గ్రామానికి చెందిన సల్లూరి మహేష్ ఈ మధ్యనే కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు, డాక్టర్ల సూచన మేరకు కిడ్నీ మార్పిడి అవసరం ఉందనంగానే మహేష్ తండ్రి సల్లూరి రామయ్య కిడ్నీ ఇవ్వడానికి ముందుకు వచ్చారు. కానీ ఈ కిడ్నీ మార్చడానికి సుమారు 25 లక్షలు అవసరం ఉందని తెలవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. మిత్రులు సహాయంతో సోషల్ మీడియాలో వీళ్ళ బాధను పంచుకున్నారు. ఈ విషయం మన గ్రూపు సభ్యుల ద్వారా తెలుసుకొని మన బృందం ద్వారా వీరి కుటుంబ సభ్యులను మకార్యాలయం వద్ద పిలిచి మన వంతు సహాయం 20,000అందజేయడం జరిగింది. వీరికి ఎవరైనా సహకారం చేయాలి అనుకుంటే 98668 14178.కు ఫోన్ పే/గూగుల్ పే ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని మహేష్ కుటుంబ సభ్యులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పాశికంటి బాలచంద్రం, ప్రధాన కార్యదర్శి కటుకం శ్రీనివాస్, కోశాధికారి కొల్లూరి శ్యాం ప్రసాద్, సహాయ కార్యదర్శి కొలిచెల్మే స్వామి, సభ్యులు రాణి, శైలజ, శిరీష, రాంబాబు, రాజు, బాబు , సత్యనారాయణ, కృష్ణ కనకరాజు, విశ్వేశ్వర రావు రాంరెడ్డి తో పాటు సహాయం తీసుకున్న కుటుంబ సభ్యులు గ్రామస్థులు చంద్రశేఖర్ రెడ్డి, కుమార్ గౌడ్, పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాని ఆదుకుంటాం.

## -మొండి గౌరెల్లి సర్పంచ్ కొల్లం రమాదేవి మల్లారెడ్డి.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బండిమీద రాజు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని మొండి గౌరెల్లి సర్పంచ్ కొలను రమాదేవి మల్లారెడ్డి తెలిపారు. యాచారం మండల పరిధిలోని మొండి గౌరెల్లి గ్రామంలో బైక్ పై వెళుతూ రోడ్డు ప్రమాదానికి గురైన బండిమీద రాజు (32) మృతి చెందడం ఎంతో బాధాకర విషయమని తెలిపారు. మృతునికి భార్య సునీత, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నట్లు తెలిపారు. వారికి గ్రామం తరపున స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సాయ సహకారాలతో మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి సహాయ సహకారాలతో వారి కుటుంబానికి అనేక రకాలుగా ఆర్థిక సాయం అందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. వారి కుటుంబానికి అన్ని రకాలుగా తోడు నీడగా ఉంటూ గ్రామంలోని ప్రతి ఒక్కరి సహాయం తీసుకుని అన్ని రంగాలలో లబ్ధి చేకూరే విధంగా సహాయం చేస్తానని తెలిపారు. రాజు మృతితో తమ కుటుంబం ఎంతో దుఃఖంలో ఉన్నారని వారి దుఃఖాన్ని ఎవరు తీర్చలేక పోతున్నామని తెలిపారు. ప్రభుత్వపరంగా రావలసిన బెనిఫిట్స్ అన్ని ఇప్పిచ్చే విధంగా సర్పంచ్ గా నా బాధ్యత నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండిమీద కృష్ణ మాదిగ, కొలను మల్లారెడ్డి, బుచ్చిరెడ్డి, ఎట్టి లక్ష్మయ్య, మరిపెల్లి మల్లేష్ యాదవ్, వ్యాస ముత్యాల్ రెడ్డి, బడే కృష్ణ, బడే శ్రీకాంత్, బాబు, బోరిగా మంగమ్మ యాదయ్య, బడే కుమార్, బుర్ర శంకరయ్య, గురక రవి, కొలను జంగారెడ్డి, మరిపెల్లి బాలరాజ్, బకరామకృష్ణయ్య, కట్టెల మహేందర్, గజల కృష్ణయ్య, మేకల బాలకృష్ణారెడ్డి, కట్టెల కృష్ణయ్య, నక్క బాలరాజ్ శ్రీనివాస్ యాదవ్, మేతరి లక్ష్మయ్య, బండి యాదయ్య, గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపి నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 50 సార్లు రక్తదానం చేసిన కర్నూలు టు టౌన్ కానిస్టేబుల్ చిన్న సుంకన్న

## -అభినందించి శాలువతో సన్మానించిన.... -కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు....

## -రక్తదానం..ప్రాణ దానంతో సమానం సేవా భావంతో పని చేయడం అభినందనీయం...జిల్లా ఎస్పీ.

కర్నూల్

కర్నూల్:రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయడం లాంటిదని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు తెలిపారు. కర్నూలు 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న చిన్న సుంకన్న 50 సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడంతో కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో మంగళవారం అభినందించారు. శాలువ , పూల మాలతో సన్మానించారు. జ్ఞాపికను అందజేశారు. పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ , సేవాభావంతో రక్తదానం చేయడం అభినందనీయమని జిల్లా ఎస్పీ గారు కొనియాడారు.

2011 బ్యాచ్ కు చెందిన పోలీసు కానిస్టేబుల్. స్వస్థలం కర్నూలు , బుధవారపేట . ఈయన కర్నూలు జిల్లాతో పాటు పక్క జిల్లాల నుండి ఎవరైనా అత్యవసర సమయములలో పోలీసులకు ,ప్రజలకు, గర్భవతులకు వివిధ సమస్యలతో హాస్పిటల్స్ చేరిన వారికి వెంటనే స్పందించి రక్తదానం చేయడమే కాక అనేక మందిని రక్తదాతలుగా ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ , కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజా రావు ఉన్నారు.



# ప్రపంచ మానవాళికి క్రీస్తు బోధనలు అనుసరణీయం..

### విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సాజిద్ పాషా- ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు

రేపల్లె

ప్రపంచ మానవాళికి ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్ కె సాజిద్ పాషా అన్నారు.. మంగళవారం సాయంత్రం కళాశాల ప్రాంగణంలో సెమీ క్రిస్టమస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.. క్రీస్తు బోధనలు నేటి తరానికి ఎంతో అనుసరణీయమని ఆయన బోధించిన ప్రేమ దయ కరుణ దయాగుణం మానవాళికి ఎంతో అనుసరణీయమని అన్నారు క్రైస్తవ సోదరీ సోదరీమణులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు.. . కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ ఎస్ కే రిజ్వానా. అధ్యాపకులు రవిబాబు శశికుమార్ అనిల్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక సేవలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ

కోడుమూరు

కోడుమూరు:కోడుమూరు ధర్మపురి క్షేత్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయానికి విచ్చేసిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ సుబుదేంద్ర తీర్థ శ్రీ పాదులు స్వామివారి ఆశీస్సులతో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పత్తికొండ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారు పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణతో పాటు ఆధ్యాత్మిక చైతన్యం కూడా సమాజంలో విస్తరించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు ఎస్.వి. విజయ మనోహరి గారు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమానికి ముందు ఆలయ కమిటీ నిర్వాహకులు, అయ్యప్ప భక్తులు మాజీ ఎమ్మెల్యే గారికి ఘనంగా స్వాగతం పలికారు.



# నంద్యాలలో మెగా జాబ్ మేళా ను ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఎన్ఎండి ఫయాజ్

నంద్యాల డిసెంబర్ 23

నంద్యాల స్థానిక నేషనల్ డిగ్రీ కాలేజ్ నందు ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు ముఖ్యఅతిథిలుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నేషనల్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇంతియా అహ్మద్ పాల్గొని గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపి ఎన్ఎండి ఫయాజ్ జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ “ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలు తలుపు తట్టినప్పుడు వాటిని వదులుకోకూడదని . నిరుద్యోగ యువతకు మేలు చేయాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఒకే వేదికపైకి ఇన్ని బహుళజాతి కంపెనీలను తీసుకురావడం అభినందనీయని . యువత తమలో ఉన్న ప్రతిభను గుర్తించి, ఆత్మవిశ్వాసంతో ఇంటర్వ్యూలను ఎదుర్కోవాలన్నారు”. “కేవలం డిగ్రీ పట్టాలు ఉంటే సరిపోదని, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా నైపుణ్యాలను (స్కిల్స్) మెరుగుపరుచుకోవాలన్నార. నిరంతరం నేర్చుకునే తత్వం ఉన్నవారికే కార్పొరేట్ రంగంలో మంచి గుర్తింపు లభిస్తుందని . స్థానిక యువతకు స్థానికంగానే ఉపాధి కల్పించడమే ఈ మేళా యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి విద్యార్థి ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని . ఈరోజు చిన్న ఉద్యోగంలో చేరినప్పటికీ, నిరంతర కృషి, పట్టుదలతో పని చేస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమవుతుందన్నారు. యువత తమ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ మెగా జాబ్ మేళాలో దాదాపు 22 కంపెనీలు 2100 ఉద్యోగాలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించాయన్నారు

ఈ సందర్భంగా డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ తమ కళాశాల వేదికగా ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. చదువుకున్న ప్రతి యువకుడికి, యువతికి ఒక గౌరవప్రదమైన ఉద్యోగం లభించాలనేది మా ఆశయమని అందుకే విద్యార్థుల ముంగిటకే ఉద్యోగ అవకాశాలను తీసుకురావాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థతో ఈ ‘మెగా జాబ్ మేళా’ను ఏర్పాటు చేశామన్నారు . నంద్యాల జిల్లాలోని యువతలో అద్భుతమైన తెలివితేటలు ఉన్నాయని. సరైన వేదిక దొరికితే వారు ప్రపంచ స్థాయిలో



రాణించగలరన్నారు . ఇంటర్వ్యూలలో పాల్గొనే అభ్యర్థులు ఆత్మవిశ్వాసంతో వ్యవహరించాలని . ఒక్కసారి అవకాశం రాకపోయినా నిరాశ చెందకుండా, మనలో ఉన్న లోపాలను సరిదిద్దుకుని ముందుకు సాగాలన్నారు . నేషనల్ విద్యాసంస్థలు కేవలం నాణ్యమైన విద్యకే కాకుండా, విద్యార్థుల కెరీర్ గైడెన్స్ మరియు ప్లేస్‌మెంట్స్ విషయంలో కూడా ఎప్పుడూ ముందుంటాయన్నారు

ఈ కార్యక్రమంలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషన్న, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్, దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దస్తగిరి, నంద్యాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ స్వామి నాయక్, కామిని మల్లికార్జున, దీపక్ రెడ్డి, నేషనల్ విద్యాసంస్థల సెక్రటరీ రఫీ అహ్మద్ , నేషనల్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ వేణుగోపాల్, ప్లేస్మెంట్ అధికారి సాయికుమార్, మస్తాన్ వలి, మారుతి ప్రసాద్, కళాశాల అధ్యాపక బృందం , టిడిపి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

# ఎన్జీవో అధ్యక్షుడికి ఘన సత్కారం



శ్రీకాళహస్తి.

ఆంధ్రప్రదేశ్ ఎన్జీవో శ్రీకాళహస్తి తాలూకా అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన చెంచురత్నం యాదవ్ ను తొట్టంబేడు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాలి మురళి నాయుడ ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా గాలి మురళి నాయుడు మాట్లాడుతూ చెంచు రత్నం యాదవ్ కు అభినందనలు తెలియజేస్తూ బాధ్యతాహితంగా విధులు నిర్వహించాలని ఆయన కోరారు.ఉద్యోగ సంఘ నాయకులకు ఏపీ ఎన్జిజిఓ సభ్యులకు ఉద్యోగస్తులకు ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కరించవలసిందిగా ఈ సందర్భంగా ఆయన కోరుకున్నారు, చెంచురత్నం యాదవ్ మాట్లాడుతూ గత పదిసంవత్సరాలుగా ఎన్జీవో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడిగా ఉంటూ ఉద్యోగ సంఘాల నాయకులకు, ఉద్యోగస్తులకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేశానని అన్నారు.

# రిమ్స్ ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డ్స్ జీవో ప్రకారం నాలుగు నెలల వేతనాలు చెల్లించకుండా నిరంకుశ వైఖరికి నిరసనగా రిమ్స్ సూపర్నిడెంట్ సమ్మె నోటీసు - రిమ్స్ కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్

శ్రీకాకుళం

శ్రీకాకుళం రిమ్స్ లో సెక్యూరిటీ గార్డ్స్ శ్రమను దోపిడి చేస్తున్న శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం పై (%ఐవీజు%)డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారి చర్యలు తీసుకోవాలిశ్రీకాకుళం రిమ్స్ లో సెక్యూరిటీ గార్డ్స్ పట్ల నియంతల వ్యహరిస్తున్న శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం వైఖరిని రిమ్స్ కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సెక్యూరిటీ గార్డ్స్ అద్యక్షులు గొల్లపల్లి రాజులు ప్రధాన కార్యదర్శి బగాది శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు, ఈ రోజు ఉదయం 11.30 గంటలకు రిమ్స్ ఆసుపత్రిలో రిమ్స్ సెక్యూరిటీ గార్డ్స్ బకాయి వేతనాలు చెల్లించాలని,జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని గత 7 నెలలుగా జిల్లా ఉన్నత అధికారాలకు, శ్రీకాకుళం శాసన సభ్యులుకు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని, కనీసం శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం వారికి మన జిల్లా అన్న జిల్లా ప్రజాప్రతినిధులన్నీ కనీసం గౌరవ మర్యాదలు శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం వారికి లేవని మమ్మల్ని బలవంతంగా సమ్మె లోకి నెట్టపని సంబధిత యాజమాన్యం చేశారని, నాలుగు నెలల గా వేతనాలు లేకపోయినా డ్యూటీలు చేస్తున్నామని, ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం 18600/- ఇవ్వాలని గత 7 నెలలు గా పోరాటం చేస్తుంటే నిమ్మకునిరెత్తినట్టు శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం వారు మొండిగా ఉన్నారని, పండగ వేళలో వేతనాలు లేకుండా బ్రతుకున్నామని కుటుంబాలు తో చాలా ఇబ్బందులు



పడుతున్నామని ఆవేదన రిమ్స్ %ంబజూవతీఅఅ-వఅఎవత్% ముందు వ్యక్తం చేశారు, తప్పని పరిస్థితుల్లో సమ్మె నోటీసు ఇస్తున్నామని, ఈ 14 రోజులలో సమస్య పరిష్కారం కాకపోతే ఏ రోజు అయినా సమ్మెలోకి వెళ్తామని మా సెక్యూరిటీ గార్డ్స్ కు అండగా మీరు ఉండాలని రిమ్స్ %ంబజూవతీ-అత్వఅఎవత్% గారిని కోరి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది, రిమ్స్ %ంబజూవతీఅత్వఅఎవత్% గారు గౌరవనీయులు లుకలాపు ప్రసన్న కుమార్ స్పందిస్తూ నేను పిలిచిన వారు రావడం లేదు ,నేను శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం వారికి షోకాజ్ ఇస్తున్నాను అని అన్నారు, ఈ కార్యక్రమంలో తణుకు సంతోషి రాంబిల్లి బండారి,%×ఖీఖ% జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గాసి గణేష్, మామిడి సూర్యనారాయణ అన్నేపు సూర్యనారాయణ, సతివాడ రాజేంద్రప్రసాద్-, మిర్తిపాటి హైమారావు, దామోదర రవి కుమార్, కొల్లి ఎల్లయ్య, కళ్యాణ్ చక్రవర్తి, మద్ది శ్రీను తదితరులు పాల్గొన్నారు

# కూటమి పాలనలో రైతన్న విలవిల..

## - వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టారు ...- మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతుల పాలిట శాపంలా మారిందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయంపై ఎన్నికలకు ముందు ఒకలా, అధికారంలోకి వచ్చాక మరోలా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నేడు రైతులు అష్టకష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ఒకవైపు పంటల కొనుగోలు లేక, మరోవైపు కనీస మద్దతు ధర దక్కక రైతాంగం పూర్తిగా కుదేలవుతోంది. అన్నదాతను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో వ్యవసాయం ఒక పండుగలా సాగింది. విత్తనాల పంపిణీ నుంచి పంటల అమ్మకం వరకు ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు (%=దీఖ%) రైతులకు వెన్నుదన్నుగా నిలిచాయి. జగన్ మోహన్ రెడ్డి గారు వీటిని ఏర్పాటు చేశారన్న అక్కసుతోనే, చంద్రబాబు ప్రభుత్వం ఇప్పుడు ఆర్బీకేలను నిర్వీర్యం చేసింది.టీడీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు విత్తనాలు, యూరియా కోసం గంటల తరబడి క్యూ కట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. రైతులు యూరియాను బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు కొనాల్సి వచ్చింది. పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఏ ఒక్క పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదు. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష్యం వల్ల వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది.

ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి, రైతులను ఆదుకోవాలని, ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.



# 1985 - 88 బ్యాచ్ బీఎస్సీ డిగ్రీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## ఆనందోత్సాహాల్లో మునిగి తేలిన విద్యార్థులు







కావలి, :1985 –1988 కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల బీఎస్సీ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కావలిలో జరిగింది. 40 సంవత్సరాల తర్వాత ఈ విద్యార్థులంతా కలిసి నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనలో పాల్గొన్నవారు ఆనంద ఉత్సాహాలతో మునిగితేలారు. ప్రస్తుతం వివిధ స్థాయిలలో రాష్ట్ర జిల్లాస్థాయిలో కొందరు వ్యాపారాలతో మరి కొందరు తమ పరిచయ కార్యక్రమాలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ విధంగా ఎంతో కాలం తర్వాత కలవడంతో తమ పిల్లలు ఎంతో ఉన్నత స్థితిలో ఉన్నారని చెప్పుకుంటూ అప్పట్లో అందరమూ కష్టపడి చదువుకోవడం వల్లే ఈరోజు తమ పిల్లలు కుటుంబ సభ్యులు ఉన్నత స్థానాలకు ఎదిగారని ఎవరికి వారు చెప్పుకున్నారు. కాలేజీలో చదివిన రోజులు తిరిగి రావని వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు సాంస్కృతిక అకాడమీ చైర్మన్ ఆర్ డి విల్సన్, స్వాతి పైప్స్ అధినేత కవర్తపు రామ్మోహన్, రావూరి వేణు, డాక్టర్ సుబ్బారావు, విశ్వశాంతి రమణయ్య, డాక్టర్ శైలజ, వెంకటరాయుడు, సావిత్రి, హరి ప్రసన్న, హనుమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ కె సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన సీఐ మంగారావు,

## ఎస్సై వెంకట్రావు ప్రారంభోత్సవంలో పాల్గొన్న పలువురు నాయకులు




















గుడ్లూరు, : మండల కేంద్రమైన గుడ్లూరులో కమ్మ పాలెం రామాలయం సెంటర్లో దామా వెంకట్రావు కుమారుడు దామా సురేంద్ర ఏర్పాటుచేసిన సూపర్ కే సూపర్ మార్కెట్ ను మంగళవారం గుడ్లూరు సిఐ మంగారావు, ఎస్సై వెంకట్రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ మార్కెట్ వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. గుడ్లూరులో మొట్టమొదటిసారి సూపర్ మార్కెట్ ప్రారంభం కావడం, 1000 రూపాయలకు వస్తువులు కొనుగోలు చేసిన వారికి పది శాతం డిస్కౌంట్ తో పాటు కుక్కర్ ఫ్రీగా ఇవ్వడంతో ప్రారంభం చేసిన టైం నుంచి సాయంత్రం షాపు మూసే అంతవరకు రద్దీగా మారింది. సీఐ మంగారావు, ఎస్ఐ వెంకటరావు, బ్యాంక్ మేనేజర్ లను నిర్వాహకులు ధామా వెంకటరావు,సురేంద్ర లు పూలమాలతో, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దామా మల్లేశ్వరరావు, ఉన్నం వీరస్వామి వడ్డేళ్ళ రవిచంద్ర, ఉన్నం వెంకటేశ్వర్లు, రావూరి వేణు, దామా వెంకటేశ్వర్లు, పారా జనార్ధన్, కాపులూరి మాల్యాద్రి, కోకా చిరంజీవి, మేకపోతుల రాఘవులు ,దామా బ్రహ్మయ్య, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమరా మాల్యాద్రి, కెనరా బ్యాంక్ సిబ్బంది, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు జొన్నలగడ్డ రమణమ్మ, సింగమనేని పద్మ, తెలుగు యువత అధ్యక్షుడు చెన్నారెడ్డి మహేష్, దామ సురేంద్ర స్నేహితులు చుండూరి శ్రీకాంత్, సాదినేని వీరబాబు, పారా విష్ణు, శివ తదితరులు పాల్గొన్నారు

# భూసేకరణ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలి





ఝరాసంగం /జహీరాబాద్) ఎల్గోయి గ్రామములో రైతులందరూ భూములు ఇచ్చేది లేదని ఏకగ్రీవ తీర్మానం చేశారు. మంగళవారం గ్రామ సభను ఉద్దేశించి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి. రాంచందర్ మాట్లాడుతూ ఎల్గోయి గ్రామములో ఇప్పటికే దాదాపు 2000 ఎకరాల భూములు సేకరించిన ప్రభుత్వం తిరిగి మళ్లీ 195 ఎకరాల కోసం నోటిఫికేషన్ వేయడం సమంజసం కాదని అన్నారు. రైతుల అభిప్రాయానికి భిన్నంగా అధికారులు వ్యవహారించరాదని అన్నారు. నోటిఫికేషన్ వేసే కంటే ముందు 2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా భూముల మార్కెట్ విలువలు సవరించాలని సవరించకుండానే ఏకపక్షంగా వేసిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని కోరినారు. ఇది 2013 భూసేకరణ చట్టానికి విరుద్ధం అన్నారు. నిమ్జ్ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుగులో ఇవ్వాలని రైతులు అభ్యంతరాల పెట్టిన సందర్భంగా కోరిన నేటి వరకు ఇవ్వలేదని అన్నారు. డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్, పరిపాలన అనుమతులు, నిమ్జ్ ప్లాను, సేకరించే భూముల యొక్క వివరాలు, ఎలాంటి సమాచారాలు అధికార యంత్రాంగం ఇవ్వకుండా ఏకపక్షంగా నోటిఫికేషన్ లేసి రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. వెంటనే 195 ఎకరాలకు వేసిన నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరినారు. ఎంతో సారవంతమైన వ్యవసాయ భూములను పరిశ్రమలకు మళ్లించడం మూలంగా ఉపయోగము లేదని అన్నారు. ఇప్పటికే వాణిజ్య పంటలు, ఆహార ధాన్యాలు, కూరగాయలు, చిరుధాన్యాలు, పండ్లతోటలు, పప్పు ధన్యాలు, అనేక రకాల పంటలు పండించే భూములను ఏ విధంగా పరిశ్రమల కోసం మళ్ళీ ఇస్తారని అన్నారు. గత ప్రభుత్వం వ్యవహరించినట్లుగానే ఈ ప్రభుత్వం వ్యవహారించరాదని రైతుల అభిప్రాయాలకు భిన్నంగా వ్యవహరించరాదని అన్నారు. రైతులందరూ కూడా ఏకపక్షంగా నిమ్జ్ కోసం భూమి ఇచ్చేది లేదని కరాకండిగా తేల్చి చెప్పినారు. గతంలో భూములు ఇచ్చిన రైతులకు ఎకరానికి 120 గజాల ప్లాట్ ఇవ్వాలని, పునరావాసం ఇవ్వాలని, వ్యవసాయ కూలీలకు పునరావాసం ఇవ్వాలని కోరినారు. ఈ కార్యక్రమంలో రైతులు అంజన్న, గోపాల్, శంకర్, నారాయణ, రాములు, అంజమ్మ, అశోక్, నర్సింలు, సంగన్న, ఖైరత్ అల్లి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్యాలవరం గ్రామ నూతన కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గా గొల్ల శివకుమార్



ఝరాసంగం)ప్యాలవరం గ్రామ నూతన కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గా గొల్ల శివకుమార్ నియమించడం జరిగింది. గ్రామ ప్రజల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ నా పై నమ్మకం తో గ్రామ అధ్యక్షులు గా ఎన్నుకున్నందుకు అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్ కు మండల మరియు గ్రామ నాయకులకు పార్టీ ధన్యవాదములు తెలిపారు. అందరి తో కలిసే గ్రామ అభివృద్ధి కి పాటుపడుదాం అన్నారు.

# కల్లుగీత కార్మిక గౌడుల సంఘం (బీసీ) మండల సమావేశం

## గౌడులను ప్రభుత్వం ఆదరించాలి,

న్యాల్కల్)న్యాల్కల్ మండల పరిధిలోని హద్నూర్ గ్రామంలో కల్లుగీత కార్మిక గౌడుల సంఘం సర్వసభ్యుల సంయుక్త సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి సంగారెడ్డి జిల్లా కల్లుగీత కార్మిక సంఘం ఉపాధ్యక్షులు ఏ. అంజగౌడ్ నారాయణఖేడ్ గౌరవాధ్యక్షులు ఎస్. నరసింహ గౌడ్ అధ్యక్షత వహించగా, మండలంలోని గౌడ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా న్యాల్కల్ మండల గౌడుల



సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా హద్నూర్ గ్రామానికి చెందిన దుర్గాదాస్ గౌడ్,అధ్యక్షునిగా శంకర్ గౌడ్ (మామిడిగి),ఉపాధ్యక్షునిగా పెంటయ్య గౌడ్ (అత్నూర్),కార్యదర్శిగా నాగుల్ గౌడ్,సహ కార్యదర్శిగా జగన్నాథ్ గౌడ్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏ. అంజయ మాట్లాడుతూ, కల్తీ కల్లు అనే పేరుతో కల్లుగీత కార్మికులు (గౌడులు) ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురవుతున్నారని, దశాబ్దాలుగా ఈ వృత్తిపై ఆధారపడిన కార్మికులు అణచివేతను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం కల్లుగీత కార్మికుల సంక్షేమం, అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏ. అంజయ, నారాయణఖేడ్ గౌరవాధ్యక్షులు ఎస్. నరసింహ గౌడ్‌తో పాటు కిరణ్ గౌడ్, గణపతి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సాయి కిరణ్ గౌడ్, నీలయ్య గౌడ్, మేఘరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బర్దిపూర్ గ్రామ సర్పంచ్‌గా రాజు ప్రమాణ స్వీకారం





ఝరాసంగంఝరాసంగం మండలం బర్దిపూర్ గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బి అర్ ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి రాజు ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్‌గా ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సమక్షంలో అయన ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ అభివృద్ధిపై రాజు కు నాయకత్వంపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు. బర్దిపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రమాణ స్వీకార అనంతరం సర్పంచ్ రాజు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు రుణపడి ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.

# గ్రామ అభివృద్దె తమ ఏకైక లక్ష్యం...

**-: గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా**

**-మడిగి గ్రామ సర్పంచ్ హర్షద్ పటేల్**



జహీరాబాద్ఈనెల 14న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లోకాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అయిన అర్షద్ పటేల్ మాడిగి గ్రామ ప్రజలు తమపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించారు అనంతరం గెలుపొందిన వారిని సోమవారం నాడు మడిగి గ్రామపంచాయతీ కార్యాలయంలో గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను వారు ప్రమాణస్వీకారం చేయించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ హర్షద్ పటేల్ మాట్లాడుతూ తమ సొంత గ్రామమైన మడికి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాల నే ఉద్దేశంతోనే తాము రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు తమను గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేసి తీరుతామన్నారు. అంతేకాకుండా అభివృద్ధిలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది మండలంలోనే కాకుండా జిల్లాస్థాయిలో తమ గ్రామాన్ని ప్రథమ స్థానంలో నిలుపుతామన్నారు కావున తమకు గ్రామ ప్రజలు సహకరించాలన్నారు. ప్రమాణ స్వీకారం అయ్యాక సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా పూలమాలతో వారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# బీసీ జేఏసి ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ కు సన్మానం

.¬ జహీరాబాద్జహీరాబాద్ నియోజకవర్గ ము, జహీరాబాద్ తాలూకా బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మొగుడంపల్లి మండల, పర్వతపూర్ గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన నాయకుని బసంతి ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత అందరూ సోదరుడు గా ఉండాలని, గ్రామాభివృద్ధి కి కృషి చెయ్యాలని కొనియాడారు. జహీరాబాద్ తాలూకా లో అందరూ బీసీ సోదరులు ఐక్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ తాలూకా బీసీ జెఏసి గౌరవ అధ్యక్షుడు కొండపురం నర్సిములు,జహీరాబాద్ తాలూకా బీసీ జేఏసీ చైర్మన్ డా. పెద్దగొల్ల నారాయణ,జహీరాబాద్ తాలూకా బుడగ జంగల యువ నాయకులు పార్ల నగేష్,మాదినం శివ ప్రసాద్,జహీరాబాద్ నాయి బ్రాహ్మణ కోశాధికారి దత్తాత్రి, దశరత్,మధు సుధాకర్, మాదిగ పవన్ కుమార్, బాలరాజ్,మన్నే అరుణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

-మెరుగైన పని వాతావరణంతో ప్రజలకు మరింత చేరువగా పోలీస్ సేవలు-మహిళా సిబ్బంది కోసం ప్రత్యేక వసతులు, విశ్రాంతిగది ఏర్పాటు






కరీంనగర్, డిసెంబర్ 23( -
కరీంనగర్ నగర ప్రజలకు మరింత మెరుగైన సేవలందించే లక్ష్యంతో ఆధునీకరించిన టూ టౌన్ పోలీస్ స్టేషన్ భవనాన్ని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మంగళవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, నూతనంగా తీర్చిదిద్దిన విభాగాలను పరిశీలించారు.గతంలో ఈ భవన పై అంతస్తులో ఉన్న సీసీఎస్ పోలీస్ స్టేషన్‌ను రూరల్ ఏసీపీ కార్యాలయ ఆవరణలోకి మార్చారు. దీంతో మొత్తం భవనాన్ని టూ టౌన్ పోలీస్ స్టేషన్ అవసరాలకు అనుగుణంగా కేటాయించారు. పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పెరగడం, ముఖ్యంగా మహిళా పోలీసుల సంఖ్య పెరగడంతో వారి కోసం ప్రత్యేకంగా విశ్రాంతి గది, ఇతర మౌలిక వసతులను కల్పించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు సిబ్బందికి మెరుగైన పని వాతావరణం కల్పించడం వల్ల వారు మరింత ఉత్సాహంగా ప్రజలకు సేవలందించగలరు. ఆధునిక హంగులతో సిద్ధమైన ఈ పోలీసు స్టేషన్ ద్వారా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలవుతుందని, మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా మహిళా సిబ్బంది సౌకర్యార్థం ప్రత్యేక బారక్‌ను నిర్మించడం సంతోషకరం" అని సీపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి, విజయకుమార్, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ సృజన్ రెడ్డితో పాటు పలువురు ఇన్‌స్పెక్టర్లు, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని చర్యలు చేపట్టాలి

- బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

-జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు ఘనంగా నిర్వహించాలి-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





కరీంనగర్, డిసెంబర్ 23( -
రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఆర్ అండ్ బి, పోలీస్, రవాణా, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్టీసీ, ఇతర శాఖల అధికారులతో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో తరచుగా ఎక్కడెక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి, గత సమావేశంలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టారు, జిల్లాలో ఎన్ని బ్లాక్ స్పాట్స్ ఉన్నాయి, గత కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలు ఏమిటని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్ లను గుర్తించి రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాద ప్రదేశాలలో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రమాద అవకాశం ఉన్న స్థలాల్లో వాహనాల వేగ నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న చోట్ల వాటికి గల కారణాలను విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే అథారిటీ, పంచాయతీరాజ్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రోడ్ సేఫ్టీ కమిటీ మీటింగ్ లో చర్చించిన అంశాలకు సంబంధించి చర్యలు తీసుకొని నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఆర్టీసీ, ప్రైవేట్ బస్సుల్లో తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలని అన్నారు. పాఠశాల బస్సులపై ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ అతికించాలని సూచించారు.

జనవరి 1 నుండి 31వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించే జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలను విజయవంతం చేయాలని అన్నారు. ఉత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని సూచించారు. తిమ్మాపూర్ లోని సారథి ట్రాఫిక్ అవగాహన పార్కును విద్యార్థులు సందర్శించేలా చూడాలని తెలిపారు. వివిధ కార్యక్రమాల ద్వారా రోడ్డు అవగాహన మాస ఉత్సవాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గురించి వివరించారు. గత సంవత్సరం కాలంలో ప్రమాదాలు, మరణించిన వారి సంఖ్య తదితర వివరాలు వెల్లడించారు. కరీంనగర్- జగిత్యాల రోడ్డుకు ఇరువైపులా చెట్ల కొమ్మలు ఎక్కువగా ఉన్నందున రాత్రి వేళల్లో దారి కనిపించక చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. సంభవిత అధికారులు ఈ మార్గంలో వాహనదారులకు ఉన్న ఇబ్బందులను తొలగించాలని సూచించారు.

ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# 25 నుంచి కరీంనగర్ లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు..

.. 33 జిల్లాల నుంచి సుమారు 1200 మంది క్రీడాకారులు రాక

- విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించిన కబడి సంఘం చీఫ్ పాటర్న్ ప్రసాదరావు



కరీంనగర్, డిసెంబర్ 23
కరీంనగర్ జిల్లా కబడి సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం హాకీ మైదానంలో ఈనెల 25 నుంచి 28 వరకు 72వ రాష్ట్రస్థాయి సీనియర్స్ పురుషుల మహిళల కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ సంఘం చీఫ్ పాటర్న్ పారామిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఈ ప్రసాద్ రావు తెలిపారు. మంగళవారం మంకమ్మ తోటలోని పారమిత పాఠశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పోటీలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కరీంనగర్ వేదికగా 17 సంవత్సరాల అనంతరం కబడ్డీలో రాష్ట్ర పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు . పోటీలను ఘనంగా నిర్వహించడానికి తెలిపారు . తెలంగాణలోని 33 జిల్లాల నుంచి క్రీడాకారులు రాలున్నట్లు పేర్కొన్నారు. 1200 మంది క్రీడాకారులు 100 మంది రెఫరీలు, 40 మంది కబడి సంఘం బాధ్యులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఏషియన్ గేమ్స్ లో కబడ్డీ ఉండగా ఒలంపిక్ లాంటి మెగా పోటీలకు కూడా భవిష్య త్తులో కబడ్డీ క్రీడ ఎంపిక అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో కబడ్డీ క్రీడను ప్రోత్సహించడానికి రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షులు డాక్టర్ అమిత్ కుమార్ మాట్లాడుతూ నాలుగు రోజులపాటు అట్టహాసంగా కబడ్డీ పోటీలు జరగనున్నట్లు పేర్కొన్నారు ఆస్ట్రో టర్ఫ్ మైదానాలపై పోటీలు జరుగుతాయని, లీగ్ కం నాకౌట్ పద్ధతిలో పోటీలు జరగనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అద్వితీయ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర జట్లకు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. పోటీలకు సంబంధించిన ఏర్పాట్లు బుధవారంతో పూర్తి కానున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర కబడ్డీ సంఘం ఉపాధ్యక్షులు సిహెచ్ సంపత్ రావు మాట్లాడుతూ 25న సాయంత్రం నాలుగు గంటలకు జరిగే పోటీల ప్రారంభోత్సవానికి మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లతో పాటు శాసనసభ్యులు గంగుల కమలాకర్ , మేడిపల్లి సత్యం , కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ అలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ లు హాజరుకారునట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ముగింపు వేడుకలకు కేంద్రం హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరు అవుతారని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కబడ్డీ సంఘం కార్యదర్శి మల్లేష్ గౌడ్, పారామిత విద్యాసంస్థల డైరెక్టర్ అనుకర్ రావు, కబడ్డీ సంఘం కోశాధికారి కే శ్రీనివాస తో పాటు పలువురు పాల్గొన్నారు

# తల్లి తండ్రి దీవనే నాకు శ్రీరామ రక్ష అయింది సర్పంచ్ నల్ల మోహన్

-సర్పంచ్ ను సన్మానించిన టిడబ్ల్యూజే ఎఫ్ అధ్యక్షులు నల్లగొండ సత్తయ్య గౌడ్



కరీంనగర్, డిసెంబర్ 23 - తల్లి తండ్రి దీవెనే నాకు శ్రీరామరక్ష అయిందని బోయిన్ పల్లి సర్పంచ్ నల్లమోహన్ అన్నారు. మంగళవారం నాడు బోయిన్ పల్లి లోని తన నివాసంలో సర్పంచ్ తో పాటు ఆయన తల్లిదండ్రులను టిడబ్ల్యూజేఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ నల్గొండ సత్తయ్య గౌడ్ సన్మానించారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ తన తల్లి తండ్రి ఎన్నికల్లో పోటీ చేయడానికి తోడు నీడగా దీవెనలు అందిస్తూ పని చేశారన్నారు గ్రామ అభివృద్ధి కోసం కృత నిశ్చయంతో పని చేస్తానని తెలిపారు. అలాగే మండల జర్నలిస్టుల కోసం వారి సమస్యల సాధన కోసం తన వంతు సహకారం అందిస్తానన్నారు ఈ సందర్భంగా జర్నలిస్ట్ ల సంఘం అధ్యక్షులు నలగొండ సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ కొందరి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వచ్చాయని మరికొంతమంది జర్నలిస్టుల ఇళ్లస్థలాల కోసం మీ సహకారం అందిస్తూ వారికి ఇండ్ల స్థలాలు అందే విధంగా చూడాలని సర్పంచ్ కు విజ్ఞప్తి చేశారు.

# నిరుపయోగంగా చెత్త సేకరణ వాహనాలు.

మరమ్మతులతోనే ప్రజాధనానికి రక్షణ.-ఆమ్ ఆద్మీ పార్టీ నేత సయ్యద్ ఆవేస్.



ఆర్మూర్: నిజామాబాద్ జిల్లా.
డిసెంబర్ 23
నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో చెత్త సేకరణకు ఉపయోగించే బండ్లు చాలా కాలంగా మరమ్మతులు లేకుండా మూలాన పడి ఉన్నాయని ఆమ్ ఆద్మీ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సయ్యద్ ఆవేస్ ఆందోళన వ్యక్తం చేశారు. అవసరమైన మరమ్మతులు చేయడం ద్వారా వీటిని మళ్లీ వినియోగంలోకి తీసుకురావచ్చని, అలా చేస్తే కొత్త వాహనాల కొనుగోలు అవసరం తగ్గి మున్సిపాలిటీకి ఆదా చేకూరుతుందని తెలిపారు.ఈ సందర్భంగా సయ్యద్ ఆవేస్ మాట్లాడుతూ, చిన్న చిన్న మరమ్మతులతోనే ఉపయోగంలోకి రావాల్సిన వాహనాలను నిర్లక్ష్యంగా పక్కన పెట్టడం వల్ల ప్రజాధనం వృథా అవుతోంది.కొత్త వాహనాలు కొనుగోలు చేయడం కంటే ఉన్నవాటిని రిపేర్ చేసి వినియోగించుకోవడం తెలివైన నిర్ణయం అని అన్నారు.ప్రజాధనాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ అభివృద్ధి లక్ష్యంగా పాలన సాగించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీ ఆదాయాన్నికోల్పోకుండా,ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పాఠశాల ఆవరణలో క్రిస్మస్ అలంకరణ.



భీంగల్ :నిజామాబాద్ జిల్లా. డిసెంబర్ 23
నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోని దేవక్క పేట గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్ వాల్ లోపల ఉన్న చెట్టుకు క్రిస్మస్ స్టార్ అలంకరించడం ద్వారా మతపరమైన భావజాలాన్ని ప్రచారం చేసినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలలు లౌకిక వాతావరణంలో విద్య అందించాల్సి ఉండగా, ఈ విధమైన చర్యలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడం విమర్శలకు దారితీస్తోంది.ఈ విషయమై సంబంధిత అధికారులకు సమాచారం అందించినా, వారు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పి.జి.టి సస్పెన్షన్

కరీంనగర్, డిసెంబర్ 23(
మానకొండూరు సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల పిజిటిగా విధులు నిర్వహిస్తున్న గోలి జగన్నాథంను విధుల నుండి సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇదే పాఠశాలలో ఇన్చార్జి ప్రిన్సిపల్ గా విధులు నిర్వహించిన జగన్నాథంపై పలు ఆరోపణల నేపథ్యంలో ఆయన్ను ఇన్చార్జి ప్రిన్సిపల్ విధులు నుండి తొలగించారు. ఆరోపణలపై విచారణ అనంతరం ఉపాధ్యాయులిపై వేధింపులకు పాల్పడినందున సస్పెన్స్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఎస్. జి. ఎఫ్. రాష్ట్ర స్థాయి జూడో చాంపియన్ షిప్ పోటీలలో పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థి ప్రతిభ

కరీంనగర్, డిసెంబర్ 23
స్థానిక పద్మనగర్లోని లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి కొత్తపెల్లి రిషిత్ రాష్ట్ర స్థాయి జూడో చాంపియన్ షిప్ పోటీలలో రజత పథకం సాధించాడని పాఠశాల డైరెక్టర్ హనుమంత రావు తెలిపారు.రాష్ట్ర స్థాయి పాఠశాలల క్రీడా సమాఖ్య వారి ఆధ్వర్యంలో ఈనెల 20 నుండి 22 వరకు హన్మకొండ పట్టణంలోని జె.ఎన్ స్టేడియంలో జరిగిన 69వ రాష్ట్ర స్థాయి జూడో బాలుర చాంపియన్ షిప్ పోటీలలో రిషిత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రజత పథకం సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు పాఠశాల డైరెక్టర్లు . ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు. ఎం. ప్రసాద్ , హనుమంతరావు. ప్రధానోపాధ్యాయులు గోపిక్రిష్ణ ,సమన్వయకర్త రబీంద్రపాత్రో ,వ్యాయామ ఉపాధ్యాయులు గోలి సుదాకర్ విద్యార్థిని అభినందించారు.



# ఘనంగా రవిరామ్ కిరణ్ జన్మదిన వేడుకలు

కడియం

తెలుగుదేశం పార్టీ యువ నాయకులు టీడీపీ వైద్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, రూడా చైర్మన్ టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. నిరంతరం పేదల కొరకు చేస్తున్న సామాజిక సేవలను కొనియాడారు. గోరంట్ల రవిరామ్ కిరణ్ గారి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన జివిఎస్ఆర్ ఫౌండేషన్, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో 100 మంది రక్తధానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిరామ్ కిరణ్ మాట్లాడుత నా పుట్టినరోజు సందర్భంగా మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదానం కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మా నాన్నగారి ఆశయంతో పెదనాన్న రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి సేవ స్ఫూర్తితో గోరంట్ల శాంతారావు ఫౌండేషన్ స్థాపించి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సమస్యలతో చదువుకి దూరమవుతున్న విద్యార్థులకు స్కూల్ ఫీజులు, క్రీడాకారులకు, చిరు వ్యాపారులకు, వృద్ధులకు, అనేక మందికి వివిధ కారణాలతో ఇబ్బంది పడుతున్న ఎంతో మందికి ఫౌండేషన్ ద్వారా సేవలు కొనసాగిస్తున్నామని తెలిపారు. అలాగే ఇద్దరు వృద్దులకు తోపుడు బండ్లు, గొడుగులను రూరల్ మండల అధ్యక్షులు మత్సేటి శివప్రసాద్ ఆధ్వర్యంలో రవిరామ్ కిరణ్ అందించారు. అనంతరం గోదావరి గట్టు వద్ద గల గౌతమీ జీవకారుణ్య సంఘంలో పంతం వీర నరేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విందులో చిన్నారులతో కలిసి





భోజనం చేశారు. ఈ వేడుకలలో ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, నగర ప్రముఖులు, టీడీపీ నాయకులు మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం





వలేటివారిపాలెం కందుకూరు ప్రాజెక్టు వలేటివారిపాలెం మండలం లోని కేజీబీవీ, కొండ సముద్రం గ్రామంలో లో బాల్య వివాహ నిర్మూలనకు 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈరోజు సూపర్వైజర్ సునీత మేడం అధ్యక్షతన సిడిపిఓ కే ఉషారాణి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు వలన అనేక నష్టాలు కలుగుతాయని కావున బాలికలు ఈ విషయాలపై అవగాహన పెంచుకొని తమ తల్లిదండ్రులకు కూడా తెలియజేసి బాల్యవివాహాలు జరగకుండా చూడాలన్నారు 2006 బాలలపై జరిగే వేధింపుల నిరోధక చట్టం 2012 బాలల హక్కుల గురించి ప్రిన్సిపల్ అరుణ మేడం గారు వివరించారు అదేవిధంగా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 %బూూ% 112 హెల్ప్ లైన్ నెంబర్ గురించి సూపర్వైజర్ సునీత మేడం ఎం ఎస్ కే వివరించడం జరిగింది తదుపరి బాలికల చేత కొండ సముద్రంలో కమ్యూనిటీ చేత బాల్యవివాహరహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దాలని ప్రతిజ్ఞ చేయించడం జరిగినది ఈ కార్యక్రమానికి కేజీబీవీ ఉపాధ్యాయులు కొండ సముద్రం స్కూల్ మాస్టర్ గోపాల రెడ్డి ఏఎన్ఎం ఎంఎస్ కే ఆశ అంగన్వాడి వర్కర్ శిరీష శిరోమణి అంగన్వాడీ హెల్పర్స్ పద్మ నయోమి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# దోసాలమ్మ కాలనీలో ఘనంగా మాజీ మంత్రి పుట్టినరోజు వేడుకలు.

కడియం వైయస్సార్ పార్టీలో కష్టపడే మనస్తత్వం గల వ్యక్తులలో చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ ముఖ్యుడని కడియం మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు సతీష్ చంద్ర స్టాలిన్ అన్నారు. కడియం మండలం, కడియపులంక దోసలమ్మ కాలనీలో తూర్పుగోదావరి జిల్లా రైతు విభాగం జనరల్ సెక్రెటరీ ఈలి గోపాలం ఆధ్వర్యంలో మాజీ మంత్రి, జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా సతీష్ చంద్ర స్టాలిన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ సభ్యులు నుండి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ గా శాసనసభ్యులుగా ఒక మంత్రి స్థాయికి ఎదిగినటువంటి వ్యక్తి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అని అన్నారు. పార్టీ విషయంలో క్రమశిక్షణతో పాటు నిబద్ధత తో పనిచేసే వ్యక్తి మన చెల్లిపోయిన వేణుగోపాల్ అని ఆయన తెలిపారు. ఈలి గోపాలంతో పాటు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేకు కటింగ్ అనంతరం వృద్ధులకు బట్టలు, దుప్పట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల సెక్రెటరీ మార్గాన్ని బలరాం, శాఖ కిరణ్ కుమార్, మోటకు మునియా, గుత్తుల అబ్బులు,దాసరి శ్రీనివాసరావు, ఆలమూరు శ్రీను, రెడ్డి శ్రీను,చీకట్ల మాచరయ్య,బొచ్చే సందీప్, గాడి శ్రీను, కాండ్రేగుల సత్యనారాయణ,గట్టి శ్రీను, ఇలి నాగేశ్వరరావు, ఆకులు సూర్య చందర్రావు తదితరులు పాల్గొన్నారు





# కొండ సముద్రం అంగన్వాడి సెంటర్లో సెమీ క్రిస్మస్ వేడుకలు





వలేటూరి పాలెం కందుకూరు ప్రాజెక్టు వలేటివారిపాలెం మండలం కొండ సముద్రం టు అంగన్వాడి సెంటర్ లో అంగన్వాడీ వర్కర్ శిరీష అధ్యక్షతన జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో సిడిపిఓ కే ఉషారాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభువైన యేసు క్రీస్తు జన్మదిన లోకానికి వెలుగు తీసుకువచ్చిందని ఆయన జన్మదినం జరుపుకోవాలని ప్రపంచ మానవాళికి మహోదయమైన రోజు అని సిడిపిఓ ఉషారాణి మేడం గారు అన్నారు సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ క్రీస్తు జన్మించడం వల్ల ప్రపంచానికి వెలుగు వచ్చినదని బోధనలు ఆచరణీయమని శాంతి దయ కరుణ ప్రేమ కలిగి తోటి వారి పట్ల మసులుకోవాలని క్రీస్తు జీవిత సందేశం ద్వారా అందించారు అని అన్నారు క్రీస్తు జన్మదిన పాటలను శ్రావ్యంగా అనిపించి క్యాండిలైట్ సర్వీస్ నిర్వహించారు ఆశిస్సులు ఎల్లవేళలా నిండుగా మెండుగా కుమ్మరింపబడాలని మెరుగైన ప్రజా సేవలు అందించాలని ఆకాంక్షించారు అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి ప్రభువైన ఏసుక్రీస్తు లోకానికి వెలుగు తెచ్చిన సంకేతంగా ఒకరితో ఒకరు వెలుగులు పంచుకొని ప్రేమాభిమానాలు పంచుకోవాలని తెలియజేశారు అనంతరం చిన్నారులు ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా పాటలు డాన్సులతో అలరించారు చిన్నారులకు మిఠాయిలు అందజేశారు ఈ కార్యక్రమానికి సిడిపిఓ కే ఉషారాణి మేడం గారు సూపర్వైజర్స్ సునీత ఎం ఎస్ కె స్కూల్ హెడ్మాస్టర్ గోపాలరెడ్డి సార్ ఏఎన్ఎం ఆశ అంగన్వాడి వర్కర్స్ శిరోమణి శిరీష అంగన్వాడి హెల్పర్స్ పద్మ నయోమి గ్రామస్తులు చిన్నారులు ఈ కార్యక్రమానికి పాల్గొన్నారు

# పారిశుధ్య కార్మికులకు క్రిస్మస్ కానుక అందించిన పొడపాటి సుధాకర్







ఉలవపాడు, :క్రిస్మస్ పండుగ సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కార్మికులు సేవలను గుర్తించి ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు నగదు సహాయం అందించాలని భావించారు. ఆయన సూచనలతో టీడీపీ నాయకులు పొడపాటి సుధాకర్ మంగళవారం 13 మంది కార్మికులకు ఒక్కొక్కరికి 2 వేల రూపాయలు చొప్పున నగదు అందించారు. క్రిస్మస్ పండుగను కుటుంబంతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కార్మికులు ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు, పొడపాటి సుధాకర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్, గ్రామ టీడీపీ అధ్యక్షుడు నేలటూరి ఆదాము, నాయకులు కన్నా ప్రసాదు, సుంకర చెంచురామిరెడ్డి, చిట్టాప్రభాకర్ రెడ్డి, ద్వారం స్వామి శేఖర్ రెడ్డి, సంకె పాలచంద్రరావు, స్టూడియో వాసు, సుధాకర్, పున్నేపల్లి శీను, గోపాల్ మర్రిబోయిన వెంకయ్య, బ్రహ్మయ్య, కృష్ణ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు

# కొండ సముద్రం జెడ్ ఉప్పలపాడు పొలంపిలుస్తుంది



మండలం లోని కొండసముద్రం మరియు జెడ్.ఉప్పలపాడు రైతుసేవ కేంద్రం లో పొలంపిలుస్తుంది కార్యక్రమాన్నీ మండల వ్యవసాయ అధికారి కె వి శేషారెడ్డి నిర్వహించారు. స్థానిక రైతు పోగాకు పంటను పరిశీలించి విచక్షణారహితంగా పురుగు, తెగుళ్ళ మందుల వాడకం వలన పర్యావరణ కలుష్యం అవ్వడమేకాక, పురుగులలో, మందులు తట్టుకొనే శక్తి పెరిగి, రైతులకు నష్టం కలుగుతుంది. వీటికి పురుగులను అదుపులో ఉంచే మిత్ర పురుగులు నశించి పురుగు ఉధృతి ఎక్కువ అవుతుంది. ఇటీవల కాలంలో, ఎగుమతి చేయబడు పొగాకు లో పురుగు మందుల అవశేషాల సమస్య ఎంతో ప్రాధాన్యాన్ని సంతరించుకొన్నది. ఈ సమస్యలను అధిగమించడానికి అధిక దిగుబడి సాధించడానికి సమగ్ర సస్యరక్షణను పాటించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు . ఈ కార్యక్రమం లో వ్యవసాయ సిబ్బంది కే రవి, హరికృష్ణ రెడ్డి , గ్రామ రైతులు పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రి విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుక మహోత్సవ-2025 పోస్టర్ ను ఆవిష్కరించిన చైర్మన్ రామకృష్ణ రావు




కందుకూరు, శ్రీ గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్ రామకృష్ణారావు మహోత్సవ్ 2ఖ25 పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహోత్సవ్ 2ఖ25 కార్యక్రమం 2026 జనవరి 10వ తేదీన అత్యంత వైభవంగా నిర్వహించబడుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగనున్న ఈ మహోత్సవ – 2ఖ25 విద్యార్థుల ప్రతిభకు అద్భుత వేదికగా నిలవనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంప్రదాయ సాంస్కృతిక ప్రదర్శనలు, పాశ్చాత్య నృత్యాలు, సంగీత కార్యక్రమాలు, వివిధ వినోదాత్మక అంశాలు సమ్మిళితంగా ఉండబోతున్నాయని చెప్పారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు వారి సాంస్కృతిక అవగాహనను విస్తరించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. మహోత్సవ్ 2ఖ25 విద్యార్థులు,



తల్లిదండ్రులు, అతిథులకు మరపురాని అనుభూతిని అందించేలా ఘనంగా నిర్వహించబడుతుందని నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ భరద్వాజ్ మరియు అన్ని క్యాంపస్‌ల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# నెలరోజుల జాబ్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న ఎం పి హెచ్ డబ్ల్యు కోర్సు విద్యార్థులు

కందుకూరు, :టీ.ఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, కందుకూరు నందు నిర్వహించబడుతున్న మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ కోర్సు కు చెందిన విద్యార్థులు కందుకూరు పట్టణంలోని వివిధ ఆసుపత్రుల్లో ఒక నెల పాటు ఆన్ ది జాబ్ ట్రైనింగ్ ను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రణవి హాస్పిటల్, హరిణి హాస్పిటల్, కోటారెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు సంకల్ప హాస్పిటల్ లలో శిక్షణ పొందారు. ట్రైనింగ్ పూర్తి చేసిన అనంతరం సంబంధిత ఆసుపత్రుల వారిచే విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయబడినాయి. విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి అవసరమైన ప్రాయోగిక శిక్షణను అందిస్తూ ప్రత్యేక సహాయ సహకారాలు అందించినందుకు ఆయా ఆసుపత్రుల యాజమాన్యాలకు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కే. నాగూర్ వలి కృతజ్ఞతలు తెలిపారు



# సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన - ఎమ్మెల్యే ఉగ్ర

వెలిగండ్ల, : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా మంగళవారం వెలగపూడి లోని సీఎం కార్యాలయము నందు కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కలవడం జరిగినది. ఈ సందర్భంగా ఉగ్ర , నాపై నమ్మకంతో ప్రకాశం జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడిగా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. తదుపరి సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, ప్రకాశం జిల్లాలో లీడర్స్ అందరినీ సమన్వయ పరుచుకుంటూ పార్టీని బలోపేతం చేస్తూ రాబోయే స్థానిక సంస్థలఎలక్షన్లలో పార్టీ విజయాలకు కృషి చేయాలని చంద్రబాబు సూచించారు. ఈయన వెంట చంద్రబాబును కలిసిన వారిలో ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామలకాశిరెడ్డి, వెలిగండ్ల మండల పార్టీ అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, మరియు తదితర పార్టీ నాయకులు ఉన్నారు.

